TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ...? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 200 | సోమవారం 13-07-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

వాణిజ్య నౌకపై ఇరాన్ దాడి..

## భారతీయుడి గల్లంతు

**ఒమన్ తీరం వద్ద హర్మూజ్ జలసంధిలోవాణిజ్య నౌక జీఎఫ్ఎస్ గెలాక్సీపై ఇరాన్ చేసిన దాడిలో ఒక భారతీయుడు గల్లంతయ్యాడు.**



ఒమన్ తీరం వద్ద హర్మూజ్ జలసంధిలోవాణిజ్య నౌక జీఎఫ్ఎస్ గెలాక్సీపై ఇరాన్ చేసిన దాడిలో ఒక భారతీయుడు గల్లంతయ్యాడు. ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. సైప్రస్ జెండాతో వెళ్తున్న ఈ నౌకలో మొత్తం 11 మంది భారతీయులు ఉండగా.. వారిలో 10 మందిని రక్షించారు. ఈ విషయాన్ని భారత దౌత్య కార్యాలయం ధ్రువీకరించింది.

2లో

# వియత్నాం ఘటన..

## సకాలంలో సీపీఆర్ చేసి ఉంటే మరింత మంది బతికేవారు!



వియత్నాంలో పడవ బోల్తా పడిన ఘటనలో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ప్రమాదంలో 15 మంది భారత పర్యాటకులు మృతి చెందారు. ఈ ఘటనపై ఈ టూర్‌లో భాగమైన ఏపీకి చెందిన ఒక ప్రత్యక్ష సాక్షి పలు విషయాలు తెలిపారు. బోటు మునిగిన వెంటనే సహాయ చర్యలు అందలేదని, లేదంటే మరింత మంది బతికే వారని తెలిపారు. అపస్మారక స్థితికి చేరుకున్న వారికి వెంటనే ఎలాంటి ప్రాథమిక చికిత్స గానీ, సీపీఆర్ గానీ చేయలేదని పేర్కొన్నారు. అక్కడి సిబ్బంది తక్షణమే స్పందించి ఉంటే ప్రమాద తీవ్రత తగ్గేదన్నారు.

**పెద్ద అల ఢీకొట్టడంతోనే..**

తీరానికి చేరుకుంటున్న సమయంలో ఒక పెద్ద అల ఢీకొట్టిందని మరో ప్రత్యక్ష సాక్షి తెలిపారు. దీంతో 20 మంది సముద్రంలో పడగా,

2లో

## ముంబయిలో పవన్‌కు శస్త్రచికిత్స..

**పరామర్శించిన సీఎం చంద్రబాబు**



**పవన్‌కు విజయవంతమైన భుజం శస్త్రచికిత్స.**
**ముంబయిలో పరామర్శించిన సీఎం చంద్రబాబు.**
**మూడు వారాలు విశ్రాంతి సూచించిన వైద్యులు.**
**రొటేటర్ కఫ్ గాయానికి సర్జరీ.**
**ఎడమ భుజంపై కూడా వైద్యుల పరిశీలన.**
**త్వరగా కోలుకోవాలని చంద్రబాబు ఆకాంక్ష.**

ముంబయి: ఏపీ సీఎం చంద్రబాబు ముంబయి వెళ్లారు. అక్కడ కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ను ఆయన పరామర్శించారు. పవన్ కుడి భుజానికి వైద్యులు శనివారం శస్త్రచికిత్స చేశారు. దీంతో చంద్రబాబు వెళ్లి ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చంద్రబాబు వెంట మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్ ఉన్నారు.

పవన్‌ను పరామర్శించిన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. "పవన్ కుడి భుజానికి జరిగిన ఆపరేషన్ విజయవంతమైంది. కొద్దిరోజులు విశ్రాంతి తీసుకోవాలని ఆయనకు సూచించాను. పవన్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి. వైద్యులు మూడు వారాలు విశ్రాంతి అవసరమని చెప్పారు. ఆయన రెండో భుజానికీ సమస్య ఉంది. దానికి ఆపరేషన్ చేయాలా? ఫిజియో థెరపీ సరిపోతుందా? అనేది వైద్యులు పరిశీలిస్తున్నారు" అని చంద్రబాబు

2లో

## కొట్లాడి మరీ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇప్పిస్తా: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం తపన పడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు తాను కొట్లాడి మరీ మంత్రి పదవి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. యాదాద్రి భువనగిరి జిల్లా వంగపల్లిలో రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. ఈసారి దేశంలో కచ్చితంగా జమిలి ఎన్నికలు వస్తాయని, అయితే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పూర్తి ఐదున్నర సంవత్సరాలు అధికారంలో కొనసాగుతారని మంత్రి స్పష్టం చేశారు. రాబోయే నియోజకవర్గాల పునర్విభజనలో ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు పెరుగుతాయని.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 117 స్థానాలు గెలవడమే కాంగ్రెస్ టార్గెట్ అని ధీమా వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ నేతలపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు



2లో

### విశాఖలోని పలు ప్రాంతాల్లో కంపించిన భూమి



2లో

### హింసను ప్రేరేపించేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు: హరీశ్‌రావు



గొంతే ఓ ప్రయోగశాల

# ప్రతి పాటలోనూ అమృతధార



"సంగీతం నాకే జీవితం, పాటలే నా పరం, శ్రోతలే నా కుటుంబం."
--- ఎస్. జానకి

**పగలే వెన్నెల కురిపించిన జానకి అమృతమయ మాధుర్యం!**
**కళ్లలో ఉన్నదేదో కన్నులకే తెలిపిన ప్రేమ భావనల సెలయేరు ఆ పాటలు...**
**ఆ పాటే అమ్మ పాడిన పాట, మన జానకమ్మ పాడిన పాట.**
**ఇంకెన్నేళ్లైనా నిత్యనూతనంగా వినిపించే పాట.**
**అమృతపు తడిని అద్దుకుని కొలువైన బంగారు గొంతు.**

దేవతలకు మాత్రమే కాదు... మన జానకమ్మకూ అమృతం దక్కింది. కానీ యాభై వేలకుపైగా పాటలకు దాన్ని అంకితం చేశారు. అలా తనకే దొరికిన అమృతాన్నంతా పాటలకే సమర్పించారు. ఇప్పుడు ఆమె మన మధ్య లేకపోయినా, ఆమె గానం యుగయుగాల పాటు చిరంజీవిగా నిలుస్తుంది. ఇక నుంచి జానకి కనిపించరు... కానీ ఆమె పాడిన పాటలు చిరస్థాయిగా మార్మోగుతూనే ఉంటాయి.



"సిగ్గులతో నిండిన అమ్మాయి నవ్వు...
ప్రణయంలో మునిగిన హృదయాల ఊపిరి...
వేదనతో కుమిలిన తల్లి గుండెచప్పుడు...
భక్తి పారవశ్యం... తాత్విక తాదాత్మ్యం...
అన్నీ ఆ ఒక్క గొంతులోనే!"




**ఎస్. జానకి**
**(1938 – 2025)**
**స్వరరత్నానికి కన్నీరాంజలి**

**జానకి ప్రత్యేకతలు**

చిన్నారి నుంచి వృద్ధురాలి వరకు...
యువకుడి నుంచి భక్తిరసాల వరకు...
ప్రతి పాత్రకు స్వరాన్ని ఇచ్చిన గాత్రం.
భావాల్ని విప్పిన గాత్రం



తెలుగు, తమిళం, కన్నడం, హిందీ, మలయాళం తదితర భాషల్లో 50,000కు పైగా పాటలు.



**ప్రయోగాల గిరిశిఖరం**

'పాప పేరు మల్లి' వంటి యువకుడి గొంతు, 'అలకపానుపు' వంటి విభిన్న గాన శైలులు... అన్నీ ఆమె ప్రత్యేక ప్రయోగాలు.



**శాశ్వత వారసత్వం**

జానకి కనిపించకపోవచ్చు... ఆమె గానం యుగయుగాల పాటు మనసుల్లో నిలిచిపోతుంది.



2లో

# సంపాదకీయం

## హే రామ్.. హే రావణ్.. ఇంత విద్వేషమా?

హే రామ్! హే రావణ్!... ఇంత విద్వేషాలు అవసరమా? కుల, మత, ప్రాంతాల వారీగా ఏమిటీ విష జ్వాలలు? తెలుగునాట, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు ఎవరి కోసం? విద్వేషపూరిత వాతావరణం సృష్టిస్తున్నది ఎవరు? దీనివల్ల ఎవరికి ప్రయోజనం? సోషల్ మీడియాను ఇంతలా దుర్వినియోగం చేస్తున్నది ఎవరు? భూమి మీద ఉన్నవారు సరిపోలేదని పురాణాల్లోని పాత్రలను కూడా వివాదాల్లోకి లాగాల్సిన అవసరం ఎవరికొచ్చింది? వాల్మీకి విరచిత రామాయణంలోని శ్రీరాముడిని, రావణ బ్రహ్మను కూడా తుచ్ఛ రాజకీయాలకోసం ముడి సరుకుగా వాడుకోవడం ఏమిటి? హిందువులు దైవ స్వరూపుడిగా కొలిచే శ్రీరాముడిని కించపరిస్తే వచ్చేది ఏమిటి? ఆ క్రమంలో రావణ బ్రహ్మను కూడా వాడుకోవడం ఏమిటి? పురాణాలను వివాదాస్పదం చేయడం వలన ప్రయోజనం ఏమిటి? వ్యాసుడు రచించిన మహాభారతంలోని సంఘటనలు, సన్నివేశాలను కూడా కించపరచడం ఏమిటి? ఈ పోకడలు అభ్యుదయ భావాలకు చిహ్నమా? హేతువాదానికి దీన్ని ప్రాతిపదికగా చెప్పుకోవచ్చా? ఎవరికోసమో ఇంకెవరో ఇంత సంకుచితంగా ఆలోచించడం, విద్వేషాలను ప్రచారం చేయడం ఆదర్శ భావాలకు ప్రతీక అవుతుందా? తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పుష్కర కాలం దాటినా తెలంగాణ వాదులమని చెప్పుకొనే కొందరికి ఆంధ్రా వారిపై అంత అక్కసు ఎందుకు? ఆంధ్రా వారికి తెలంగాణ వాదులపై కినుక ఇంకా అవసరమా? ఒకటి రెండు రాజకీయ పార్టీలకోసం ప్రజల మధ్య విభజన గీతలు గీస్తూ విద్వేషాలను ఎగదోయడం ఏమిటి? రాజకీయ విమర్శలకు--వ్యక్తిగత దూషణలకు మధ్య తేడా ఉండదా? ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలో కూడా చోటుచేసుకుంటున్న తాజా పరిణామాల నేపథ్యంలో ఈ ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. భాష--యాసలను కించపరచడం ఎలా అభ్యంతరకరమో హిందూ మత గ్రంథాలను అవమానించడం కూడా అంతే ఆక్షేపణీయం. ఈ పోకడల వల్ల ఒకటి రెండు రాజకీయ పార్టీలకు తాత్కాలిక ప్రయోజనం చేకూరవచ్చుగానీ దీర్ఘకాలంలో దాని వల్ల కలిగే అనర్థాల గురించి ఆలోచించరా? అధికారంలోకి రావాలనుకుంటున్న వారికిగానీ, అధికారంలో ఉన్నవారికిగానీ ఈ ధోరణులను అరికట్టాల్సిన బాధ్యత లేదా? సంక్షేమ పథకాల పేరిట అడ్డగోలుగా ఉచితాలను ప్రకటిస్తూ ప్రజలను సోమరిపోతులుగా చేయడమే కాకుండా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేసిన, చేస్తున్న రాజకీయ పార్టీలు... ఇప్పుడు మత ప్రాతిపదికన ప్రజలను చీల్చి ఏమి సాధించాలనుకుంటున్నాయి? కారణం ఏమైనా కొంతమంది యువతీ యువకులు రాజకీయ పార్టీల చేతిలో పావులుగా మారి సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోతున్నారు. తెలంగాణలో మరుగునపడుతున్న తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి ప్రయత్నం జరుగుతుండగా, ఆంధ్రప్రదేశ్‌లో కుల మత ప్రాతిపదికన విభజన సృష్టించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో జోసెఫ్ అలియాస్ రావణ్ అనే వ్యక్తి సోషల్ మీడియా వేదికగా చేసిన వీడియోలు, వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయ్యాయి. ఈ వివాదం చినికి చినికి గాలివానగా మారింది. పోలీసులు అతడిని 'ఉపా' చట్టం కింద అరెస్టు చేశారు. దీంతో రావణ్ అనే వ్యక్తికి అనుకూలంగా, వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఎవరికి తోచినట్టు వారు పోస్టులు, వీడియోలు పెడుతున్నారు. మరోవైపు తమ మత గ్రంథాలను, దేవుళ్లను కించపరచడంపై హిందువులు మండిపడుతున్నారు. రాజకీయ ప్రయోజనాల వేటలో మత గ్రంథాల జోలికి వెళ్లడం ఎందుకో? రంధ్రాన్వేషణ చేయడం మొదలు పెడితే ప్రతి మత గ్రంథంలోనూ లోపాలు కనిపిస్తాయి. రామాయణంలోని రాముడిని హిందువులు దైవంగా పూజిస్తారు. అలాంటి శ్రీరాముడిని కించపరుస్తూ మాట్లాడటం వల్ల హిందువులు సహజంగానే బాధపడతారు.

ఎడిటర్ చైతన్య

## హింసను ప్రేరేపించేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని మాజీ మంత్రి హరీశ్‌రావు(ఝుతీఅంష్ట్రతీఝుశీ) విమర్శించారు. హిట్లర్ తనకు ఆదర్శమని గతంలో రేవంత్ చెప్పారు.. అందుకే హిట్లర్ తరహాలో మాట్లాడుతున్నారన్నారు. చెప్పేందుకు విషయం లేకనే బూతులు మాట్లాడుతున్నారని.. నిన్నటి వ్యాఖ్యలపై సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. షాబాద్ ఘటనపై పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించినా.. తెలంగాణ సీఎం స్పందించలేదన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రాజెక్టులపై కనీస అవగాహన లేకుండా సీఎం మాట్లాడుతున్నారన్నారు. మేడిగడ్డ వద్ద నీళ్లు ఎత్తిపోయవచ్చని, విశ్రాంత ఇంజినీర్లు, నీటిపారుదలశాఖ అధికారులు చెబుతున్నా.. ఎందుకు ఎత్తిపోయట్లేదని ప్రశ్నించారు. సీఎంగా 31 నెలలు పూర్తయినా.. కాళేశ్వరంపై రేవంత్‌రెడ్డికి అవగాహన రాలేదన్నారు. రైతులకు నీళ్లిచ్చే ప్రయత్నం చేయకుండా.. ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. "వాస్తవాలు మాట్లాడిన వారిని జైలులో పెడతానంటూ భయపెడుతున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు మీద హైదరాబాద్ సహా అనేక జిల్లాలు ఆధారపడ్డాయి. రాజకీయాలకు పోయి..కరవు సమస్యను జఠిలం చేయొద్దు. నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్టు చేస్తుంటే ఊరుకునేది లేదు. కన్నెపల్లి పంప్‌హౌస్ కట్క నొక్కమంటే.. విపక్షాల కంఠం నొక్కుతున్నారు. మేడిగడ్డపై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అవాస్తవాలే" అని హరీశ్‌రావు విమర్శించారు.

## కొట్లాడి మరీ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇప్పిస్తా: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి
కేసీఆర్ పదేళ్లు పాలించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పోయారని మండిపడ్డారు. లక్షల కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టినా ఆలేరుకు కనీసం రెండు కాలువలు కూడా తీయలేదన్నారు. పైన కొండాపోచమ్మ, మల్లన్న సాగర్ లు నిండుకుండల్లా ఉన్నా ఆలేరుకు నీళ్లివ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్టకు కేసీఆర్ పదిసార్లు వచ్చినా కొండ మీద మాత్రమే చూశారని.. కొండ కింద అభివృద్ధిని గాలికొదిలేశారని, అందుకే ఆయనకు ప్రజల ఉసురు తగిలి ఓడిపోయారని ఎద్దేవా చేశారు.

ప్రస్తుతం నిధుల కొరత ఉన్నప్పటికీ.. కాంగ్రెస్ ప్రభుత్వం పైసా పైసా జమ చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తోందని మంత్రి వివరించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వడ్డీ లేని రుణాలు, ఉచిత కరెంట్ వంటి హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ అందించడంతో పాటు వారి స్కిల్స్ పెంచి ఉద్యోగాలు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారని.. ఇందుకోసం 20 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రానికి డబుల్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని.. గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడే నితిన్ గడ్కరీతో మాట్లాడి వంగపల్లి అండర్ పాస్ పనులు మంజూరు చేయించానని గుర్తు చేశారు. బస్వాపురం, గందమళ్ళ రిజర్వాయిర్ పనులను పూర్తి చేసి ఆలేరును సస్యశ్యామలం చేస్తామని భరోసా ఇచ్చారు. పదవుల కంటే ప్రజలకు సేవ చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని.. ఎవరికి ఏ కష్టం వచ్చినా తన వద్దకు రావచ్చని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ నేతలపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: కాంగ్రెస్ నేతలను ఉద్దేశిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. "60 ఏళ్లు తెలంగాణ నెత్తురు తాగినా ఆ పార్టీ రక్తదాహం తీరలేదా? ఉద్యమంలో ప్రాణాలు బలితీసుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే. కాంగ్రెస్ రక్కసి కోరలకు తెలంగాణ బిడ్డల నెత్తుటి మరకలు అంటాయి. తెలంగాణ రాష్ట్ర సాధనకు పేగులు తెగేలా కొట్లాడిన వాళ్లం.. ఇప్పుడు రైతుల కోసం ఎంత రక్తమైనా ధారపోసేందుకు సిద్ధం. మా రక్తం ఎంత కావాలంటే అంత పంపిస్తాం.. మీ రక్తదాహం తీర్చుకోండి. కానీ.. రైతులకు మాత్రం నీళ్లివ్వండి." అని కేటీఆర్ పేర్కొన్నారు.

## విశాఖలోని పలు ప్రాంతాల్లో కంపించిన భూమి

మొదటి పేజీ తరువాయి
విశాఖపట్నం: నగరంలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 4.5గా నమోదైంది. గాజువాక, మంగళపాలెం, పెదవాల్తేరు, ఆరిలోవ, ఎంవీపీ అప్పుఘర్‌లో ఆదివారం ఉదయం 5.08 గంటలకు భూమి కంపించినట్టు సమాచారం. కాకినాడకు 225 కి.మీ దూరంలో బంగాళాఖాతంలో 10 కి.మీ లోతులో భూకంప కేంద్రం ఉన్నట్టు అధికారులు గుర్తించారు.

## ముంబయిలో పవన్‌కు శస్త్రచికిత్స..

మొదటి పేజీ తరువాయి
ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ దిన్షా పార్థీవాలా నేతృత్వంలో వైద్యుల బృందం పవన్ కుడి భుజానికి శనివారం సర్జరీ చేసింది. రొటేటర్ కఫ్ గాయంతో పాటు భుజానికి అవల్షన్ ఫ్రాక్చర్ ఉండటంతో ఈ శస్త్రచికిత్స అవసరమైంది. మరికొన్ని రోజుల తర్వాత ఎడమ భుజానికీ శస్త్రచికిత్స చేయనున్నారు. ఏప్రిల్‌లో పవన్ కల్యాణ్ ముక్కుకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంలో పలు వైద్య పరీక్షలు చేశారు. అప్పుడే భుజాలకు రొటేటర్ కఫ్ గాయాలు, మజిల్ టేర్స్ తీవ్రస్థాయిలో ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వీలైనంత త్వరగా ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. దీంతో పవన్ ముంబయి వెళ్లి శస్త్రచికిత్స చేయించుకున్నారు.

### వాణిజ్య నౌకపై ఇరాన్ దాడి..

## భారతీయుడి గల్లంతు

మొదటి పేజీ తరువాయి
" వాణిజ్య నౌక జీఎఫ్ఎస్ గెలాక్సీపై ఒమన్ తీరంలో దాడిచేయడాన్ని మేము ఖండిస్తున్నాం. దీనిలో ఉన్న 11 మంది భారతీయుల్లో 10 మందిని రక్షించారు. ఒకరి జాడ గల్లంతైంది. ఒమన్‌లోని మా దౌత్య కార్యాలయం పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తోంది. గాలింపు చర్యల్లో ఒమన్ ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటోంది. ఒమన్ ప్రభుత్వం అందించిన సాయానికి ధన్యవాదాలు" అని భారత విదేశాంగశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

హార్మూజ్ జలసంధిలో జీఎఫ్ఎస్ గెలాక్సీ నౌకపై ఇరాన్ దాడి చేయడంతో భారీగా మంటలు వ్యాపించాయి. దీంతో సిబ్బంది ఆ నౌకను వదిలేసి ఒక చిన్న లైఫ్‌బోట్‌లో బయటపడ్డారు. నౌక ఇంజిన్ రూమ్ తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనతో హార్మూజ్ జలసంధి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారిపోయింది. ఇరాన్‌లోని మొత్తం 140 లక్ష్యాలపై అమెరికా దాడులు చేసింది.

## వియత్నాం ఘటన..

మొదటి పేజీ తరువాయి



మిగతావారు అందులోనే చిక్కుకుపోయారని బోటులో ఉన్న నిర్మల్ కుమార్ చెప్పారు. బోటు పూర్తిగా మూసివేసి ఉందని, దీంతో వెనకాల ఉన్నవారు బయటికి రాలేకపోయినట్లు వెల్లడించారు. తాను, తన స్నేహితుడు బోటుకు ముందు భాగంలో ఉండడంతో ప్రాణాలతో బయటపడ్డట్లు తెలిపారు. మరోవైపు ఈ ఘటనకు సంబంధించి అక్కడి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

**మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు చర్యలు**

ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 15 మంది పర్యాటకుల మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు అక్కడి భారత రాయబార కార్యాలయం చర్యలు చేపట్టింది.

## 'గొంతే ఓ ప్రయోగశాల'.. ప్రతి పాటలోనూ అమృతధార

మొదటి పేజీ తరువాయి
పగలే వెన్నెల కురిపించి జగాన్ని ఊపేసిన హుషారు ఆ పాట... కళ్లలో ఉన్నదేదో కన్నులకే తెలుసన్న ప్రేమ భావనల సెలయేరు ఆ పాట... ఆ పాట అమ్మ పాడిన పాట, మన జానకమ్మ పాడిన పాట. ఇంకెన్నేళ్లైనా నిత్యనూతనంగా వినిపించే పాట. అమృతపు తడిని అద్దుకుని బయటికొచ్చిన పాట. దేవతలకే కాదు... మన జానకమ్మకూ అమృతం దక్కింది. కానీ యాభై వేలకుపైగా పాటలకు దాన్ని అద్దేశారు. అలా తనకి దొరికిన అమృతాన్నంతా వాటికే అంకితం చేసేశారు. ఇప్పుడామె తనువు చాలించారు. ఇక నుంచి జానకి కనిపించరు కానీ... ఎన్నో భాషల్లో ఆమె పాడిన పాటలు చిరంజీవం. సిగ్గులొలికిన అమ్మాయి నవ్వు... ప్రణయంలో మునిగిన హృదయాల ఊపిరి... వేదనతో కుమిలిన తల్లి గుండెచప్పుడు... భక్తి పారవశ్యం... తాత్విక తాదాత్మ్యం... – అన్నీ ఆ ఒక్క గొంతులోనే! 'గోవుల్లు తెల్లన గోపయ్య నల్లన గోధూళి ఎర్రనా ఎందువలన?' (సప్తపది) అంటూ చిన్నారిలా పాడిన ఎస్.జానకి... 'అలకపానుపు ఎక్కనేల చిలిపి గోరింకా...' (శ్రీవారి శోభనం) పాటలో అటు యువతిగానూ... ఇటు వృద్ధురాలిగానూ గొంతు సవరించుకుని ఆలపించారు. 'పాప పేరు మల్లి... నా ఊరు కొత్త ఢిల్లీ...' అంటూ యువకుడిగానూ పాడి ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఇలా ఒకటా రెండా మూడా ఆమె చేసిన ప్రయోగాలెన్నో! మొత్తంగా ఆ గొంతులోనే ఓ ప్రయోగశాల ఉందని ప్రపంచానికి చాటి చెప్పారు.

దక్షిణ భారత గాన కోకిలగా పేరుగాంచిన ఎస్.జానకి స్వరాలకు సరికొత్త సొబగులు అద్దారు. సాహిత్యానికి వేడుక చేశారు. తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం... ఇలా మనవైన భాషలు మొదలుకొని సింహళం, జర్మనీ, జపాన్ వరకూ 17కు పైగా భాషల్లో దాదాపు 50 వేల పాటలు ఆలపించారు. ఇందులో 16 వేల పైచిలుకు పాటలు సినిమాల కోసం ఆలపించినవే. అందుకే ఏ భాషలోకి వెళ్లినా మా జానకమ్మ అంటూ ఆమెని సొంతం చేసుకుంటారు.

**నీలి మేఘాలలో... గాలి కెరటాలలో...**

గానం, సంగీత దర్శకత్వం, రచన... ఇలా ఎన్నో రూపాలుగా తన ప్రతిభని చాటిన జానకి చదువుకోలేదు. కానీ తన పాటల ప్రయాణంలోనే ఎన్నో భాషలు నేర్చుకున్నారామె. ఊహ తెలిసినప్పటి నుంచి పాటే ఆమె ప్రపంచం. మూడో ఏట నుంచే సంగీత కార్యక్రమాల్లో పాల్గొనడం, సంగీత విద్వాంసుల దగ్గర శిష్యరికం చేయడం మొదలైంది. ఆ క్రమంలో సినిమా పాటలవైపే ఆకర్షితురాలైన జానకి... లతా మంగేష్కర్, పి.సుశీల, జిక్కి, పి.లీల పాడిన పాటలు తన కార్యక్రమాల్లో పాడటం మొదలుపెట్టారు. అక్కడ ప్రదర్శించిన ప్రతిభే ఆమెని చిత్ర పరిశ్రమకు చేర్చింది. ఏవీఎం స్టూడియోలో స్టాఫ్ ఆర్టిస్టుగా నెల జీతానికి చేరిన ఆమె... అక్కడ పాట పాడకముందే టి.చలపతిరావు సంగీత దర్శకత్వంలో 'విధియిన్ విళైయాట్టు' అనే చిత్రానికి పాట పాడారు. ఆ మరుసటి రోజే ఘంటసాలతో కలిసి 'ఎం.ఎల్.ఏ' చిత్రంలోని 'నీ ఆశ అడియాస చెయి జారే మణిపూస..' అనే విషాదగీతం పాడారు. సినీ ప్రయాణం మొదలైన తొలి ఏడాదిలోనే ఆమె ఆరు భాషల్లో ఆరు వందల పాటలు పాడారు. 'బావ మరదళ్లు' చిత్రంలోని 'నీలి మేఘాలలో...గాలి కెరటాలలో..' పాట విశేష ప్రాచుర్యం పొందడంతో అప్పట్నుంచి మరింత బిజీ అయిపోయారు జానకి. ఆరంభంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలన్నిటిలోనూ విషాద గీతాలతోనే జానకి ప్రయాణం మొదలైంది.

**ఆరు తరాల కథానాయికలతో..**

పగలే వెన్నెల జగమే ఊయల, నడిరేయి ఏ జాములో, గట్టుకాడ ఎవరో, 'పగలైతే దొరవేరా', 'ఆడదాని ఓర చూపులో..', 'జననీ... వరదాయనీ త్రిలోచనీ', 'కొండలన్నీ, కోనలన్నీ, 'మేఘమా దేహమా', 'ఆకాశం ఏనాటిదో అనురాగం ఆనాటిది, 'వెన్నెల్లో గోదావరి అందం..., తొలిసారి మిమ్మల్ని చూసిందీ...', 'పూవులు పూయును', 'గున్నమామిడి కొమ్మమీద...', 'మనసా తుళ్లిపడకే...', 'కలల అలలపై తేలే మనసు మల్లె పూవై...', 'సిరిమల్లె పూవల్లే నవ్వు..' ఇలా ఆమె ప్రయాణంలో గుర్తుండిపోయే పాటలే అన్నీ. అరుణాచలం సన్నాయితో పోటీపడి 'నీ లీల పాడెద దేవా..' అంటూ పాడారు. కోకిల గానంలోని మాధుర్యానికి దీటుగా ఉంటుంది ఆమె స్వరం. ఘంటసాల, పి.బి.శ్రీనివాస్, ఎస్పీ బాలు, ఇళయరాజా, కె.జె.ఏసుదాస్, పి.జయచంద్రన్ తదితర ప్రముఖులతో కలిసి పనిచేశారు జానకి. ఆరు తరాల కథానాయికలకు పాటలు పాడిన ఘనత ఆమె సొంతం.

**బాధని దిగమింగి పాడిన పాట**

గాయనిగా ఎంతో ఎత్తుకు ఎదిగినా.. ఎన్ని పేరు ప్రతిష్ఠలు తెచ్చుకున్నా.. భర్త చాటు భార్యనేనని చెప్పుకునేవారు ఎస్ జానకమ్మ. తానెప్పుడూ భర్త చేతుల్లోనే వెళ్లిపోవాలని భగవంతుణ్ని కోరుకున్నప్పటికీ.. ఆ కోరిక నెరవేరలేదని, తొలుత ఆయనే వెళ్లిపోయారని.. అది తన దురదృష్టమని ఓ సందర్భంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈక్రమంలోనే 'కార్తీక దీపం' సినిమాలో తాను పాడిన "నీ చేతులలో తలవాల్చి" పాట వెనకున్న విషాదకర ఘటనని గుర్తు చేసుకున్నారు. ఆ పాట రికార్డింగ్ సమయానికి జానకి భర్త రాంప్రసాద్ గుండెపోటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కానీ, పాట రికార్డింగ్‌కి అన్ని ఏర్పాట్లు జరగడంతో దాన్ని వాయిదా వేయలేని పరిస్థితి. దీంతో జానకమ్మ ఆ కష్టాన్ని దిగమింగి.. భర్తనే తలచుకుంటూ ఎంతో ఆర్ద్రతతో "నీ చేతులలో తలవాల్చి..." గీతాన్ని ఆలపించారట.

**ముడుపుకట్టి ఆలపించిన గీతం**

తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో వేలాది సుమధుర గీతాలతో అందర్నీ అలరించిన జానకమ్మకి ఓ పాట మాత్రం ఎంతో సవాల్‌గా నిలిచిందట. ఈ విషయాన్ని ఆమె ఓ సందర్భంలో స్వయంగా పంచుకున్నారు. కన్నడ చిత్రం 'హేమావతి' కోసం తోడి, అభోగి రాగాల కలయికలో "శివ శివ ఎన్నెద" అనే గీతాన్ని సిద్ధం చేశారు ఆ చిత్ర సంగీత దర్శకుడు వైద్యనాథన్. కానీ, ఎన్ని టేకులు తీసుకుని పాట పాడినా.. దానిలోని వాద్య స్వరానికి తగ్గట్లుగా జానకి గాత్రం సంతృప్తిగా రాలేదు. దీంతో ఇక ఆమెని ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక పాటలోని రాగాలు మార్చమని వైద్యనాథన్‌ని చిత్ర బృందం కోరగా.. 'ఆ పాటను ఆమె పాడలేకపోతే ఇంకెవరూ పాడలేర'ని బదులిచ్చారట. ఆ మాట విన్నాక జానకమ్మకి పట్టుదల పెరిగి రాఘవేంద్రస్వామికి.. త్యాగరాజస్వామికి చెరో రూ.100 ముడుపు కట్టి.. ఆ భగవంతుణ్ని తలచుకుని ఆ గీతాన్ని ఆలపించగా.. అది వైద్యనాథన్ కోరుకున్నట్లుగా వచ్చిందట.

**మొదటి ఆంగ్ల గీతం..**

దేశీయ భాషలతో పాటు పలు విదేశీ భాషల్లోనూ వేలాది పాటలు పాడి మెప్పించిన జానకమ్మ... దక్షిణాదిలో తొలి ఆంగ్ల గీతాన్ని పాడిన ఘనతనూ సొంతం చేసుకున్నారు. చంద్రుడిపై మానవుడు కాలు మోపిన అపురూప ఘట్టం సందర్భంగా రూపొందించిన మ్యూజిక్ ఆల్బమ్ కోసం 1970 ఏప్రిల్ 11న 'మాన్ హాస్ సెట్ హిజ్ ఫుట్ ఆన్ ది మూన్" అనే గీతాన్ని పీబీ శ్రీనివాస్‌తో కలిసి ఆలపించారు.

**రామోజీరావు ప్రోత్సాహంతోనే సంగీత దర్శకత్వం**

తెలుగులో భానుమతి, పీ లీల, బీ వసంత తర్వాత సంగీత దర్శకత్వం చేసిన గాయనిగా గుర్తింపు తెచ్చుకున్నారు ఎస్ జానకి. అయితే తానిలా సంగీత దర్శకత్వం వైపు రావడానికి వెన్నుతట్టి ప్రోత్సహించిన వారు నిర్మాత రామోజీరావేనని ఓ సందర్భంలో గుర్తు చేసుకున్నారు జానకి. "ప్రతిఘటన'లో 'ఈ దుర్యోధన దుశ్శాసన దుర్వినీత లోకంలో' పాటని పాడే అవకాశమిచ్చింది ఉషాకిరణ్ మూవీస్ సంస్థ. ఆ పాటని ఎప్పుడు గుర్తు చేసుకున్నా కన్నీళ్లు పొంగుకొస్తాయి. నా పేరు సినీ సంగీతాభిమానులు ఎప్పుడు గుర్తు చేసుకున్నా.. వాళ్లీ పాటని గుర్తు చేసుకోకుండా ఉండలేరు. ఈ పాటకి నంది పురస్కారం అందుకున్నాక.. రామోజీరావు నన్ను ప్రత్యేకంగా అభినందించారు. 'మీరు చాలా బాగా పాడారు.. అక్షరాలకు ప్రాణం పోశార'ని ప్రశంసించడం మర్చిపోలేను. ఈ సంస్థలో మూడొంతుల సినిమాలకి పాటలు పాడే భాగ్యం దక్కింది. నన్ను సంగీత దర్శకురాలిగా మార్చింది కూడా ఈ సంస్థే. నేను స్వరాలు సమకూర్చిన ఒకే ఒక్క చిత్రం 'మౌనపోరాటం'. ఉషాకిరణ్ సంస్థపై నాకున్న గౌరవం.. వాళ్లు నాపై చూపే అభిమానం కారణంగానే ఆ చిత్ర సంగీత బాధ్యతల్ని భుజానికెత్తుకున్నా. రామోజీరావు నిర్మించే సినిమాల్లో సంగీతానికి ప్రాధాన్యం ఉంటుంది. మంచి పాటలుంటాయి. ఇలా మంచి పాటలు, ఉత్తమ సాహిత్యం బొత్తిగా కనుమరుగవుతున్న ఈ రోజుల్లో ఈ సంస్థ సంగీతానికి ప్రాధాన్యతనిస్తూ మంచి సినిమాల్ని నిర్మించాలని నా అభిలాష" అని చెప్పుకొచ్చారు జానకి.

**గళంతో గారడి చేయడం అలా మొదలైంది**

గళంతో గారడి చేస్తూ.. సినీ సంగీత ప్రియుల్ని పాటల పూదోటలో విహరింపజేయడంలో దిట్ట ఎస్ జానకమ్మ. పిల్లల్లా గాత్రం మార్చి పాటలతో అల్లరి చేయాలన్నా.. వయసు పైబడిన ముదుసలిలా స్వరంలో భావాలు ఒలికించాలన్నా ఆమెకి ఆమే సరిసాటి. ఇలా వైవిధ్యభరితమైన స్వరంతో ఆమె చేసే మాయల్ని చూస్తే ఎవరికైనా తను మిమిక్రీ నేర్చుకుందేమోననే అనుమానం కలుగక మానదు. అయితే తనిలా స్వరాన్ని మార్చి పాటలు పాడటం వెనకున్న అసలు కథని ఓ సందర్భంలో పంచుకున్నారు. "అందరూ అనుకున్నట్లు నాకు మిమిక్రీ రాదు. కానీ, ఓసారి మద్రాస్‌లో జరిగిన ఓ వేడుకలో పాటలు పాడుతుంటే అక్కడున్న చాలామంది పిల్లలు బోర్‌గా ఫీలవడం చూశా. దీంతో వాళ్లని ఉత్సాహపరిచేందుకు పిల్లల్లా స్వరం మార్చి పాటలు పాడా. అదే వేడుకకు వచ్చిన ఓ తమిళ నిర్మాత ఆ పాటలు విని.. తన సినిమా 'రుసి కందపూణై' సినిమాలో ఇలా ఓ పాట పాడాలని కోరారు. అలా ఆ చిత్రం కోసం పూర్తిగా ఆరేళ్ల గొంతుకతో "కణ్ణా నీ ఎంగే.." పాట పాడా. అది ఇళయరాజాకి నచ్చడంతో నన్ను బాగా ప్రోత్సహించారు. తన సినిమాల్లో పిల్లల స్వరాలతో చాలా పాటలు పాడించారు. తెలుగులో 'సప్తపది'లో 'గోవుల్లు తెల్లన.." పాటని చిన్న పిల్లాడిలా పాడా. అవన్నీ నాకెంతో పేరు తెచ్చాయి" అని ఆమె జ్ఞాపకాల్ని గుర్తు చేసుకున్నారు.

**ఆయన లేనిదే నేను లేను.. నా పాటా లేదు!**

తేనెలూరె స్వరంతో సినీ సంగీత ప్రియుల హృదయాలపై చెరగని ముద్ర వేసిన సంగీత రాజ్ఞి జానకమ్మ. అయితే ఆమె ఈ గాన ప్రపంచంలోకి అడుగు పెట్టడం వెనుక అమ్మ నేర్పిన పాట.. ఆమెను నడిపించిన శ్రీకృష్ణుడి బాటే తనకు స్ఫూర్తిగా నిలిచాయని ఓ సందర్భంలో గుర్తు చేసుకున్నారు. "నేను ఎన్ని భాషల్లో.. ఎన్ని వేల గీతాలు ఆలపించినా అదంతా ఆ కృష్ణపరమాత్ముడు నాకందించిన కృపా కటాక్షమే. ఆయనే నా వెనకుండి నాతో ఇన్ని పాటలు పాడించాడని నేనెప్పుడూ నమ్ముతా. ఆ వేణుగానలోలుడు లేనిదే నేను లేను.. నా పాటా లేదు. నాకు సంగీతంపైన.. ఆ కృష్ణుడిపైనా ప్రేమ పుట్టడానికి ముఖ్య కారణం మా అమ్మే. ఆమె పరమ కృష్ణ భక్తురాలు. ఆమెకి ఆ గోపికా మనోహరుడిపై ఉన్న భక్తి భావాన్నంతా తనకొచ్చిన రీతిలో పాటలుగా పాడుతుండేది. చిన్నతనంలో వాటిని నేనెంతో శ్రద్ధగా ఆలకించేదాన్ని. అలా ఆమె పాటలకే కాదు.. తను ఆరాధించే ఆ గోపాలుడికి భక్తురాలినైపోయా" అంటూ బాల్య జ్ఞాపకాల్ని పంచుకున్నారు జానకి. గానం, సంగీత దర్శకత్వమే కాకుండా... ఆమె భక్తి గీతాల్ని రచించారు. 1980లో తమిళ చిత్రం 'రుసి కందపూనై' కోసం పాటల రచయిత్రిగా తొలిసారి కలం చేతపట్టారు.

**తమిళంలోనే తొలి అవకాశం**

ఆంధ్రప్రదేశ్‌లో జానకి జన్మించినా సంగీత జీవితాన్ని ప్రారంభించడానికి చెన్నైకు మకాం మార్చారు. 1957వ ఏడాది విడుదలైన 'విధియిన్ విళైయాట్టు' చిత్రంలో 'ఎన్ ఆశై పాళానదు ఏనో..' అనే పాటను పాడి నేపథ్య గాయనిగా ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాతే ఆమెకు తెలుగు చిత్రంలో పాడేందుకు అవకాశం లభించింది.

ఇళయరాజా తొలిసారి సంగీతం అందించిన 'అన్నకిళి' చిత్రంలోని 'అన్నక్కిళి ఉన్నై తేడుదే..' పాటను పాడి తన స్వరమాధుర్యంతో తమిళులను మైమరిపించారు.

# ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**- బీఎల్ఓలకు బీఎల్ఏలు సహకరించాలి.. వేములవాడ మున్సిపల్ చైర్మన్**
**- 13వ వార్డులో 'ఎస్ఐఆర్' ప్రక్రియ పరిశీలన ఓటు హక్కు**
**- ప్రజాస్వామ్యానికి పునాది: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

ప్రజాదివాస్

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని, ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ఆదివారం 13వ వార్డు కొనయిపల్లిలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని స్థానిక నాయకులు మూడపెల్లి నాగరాజు, బిఎల్ఎ సాయిని అంజయ్యలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను నమోదు చేస్తున్న తీరును పరిశీలించి, ప్రజలతో మాట్లాడి వారి సందేహాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియపై అపోహలు, సందేహాలకు తావులేకుండా ప్రజలకు సరైన సమాచారం అందించడం ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఓటరు జాబితా నమోదు ప్రక్రియ పారదర్శకంగా, పకడ్బందీగా సాగాలంటే క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓలకు), బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. ఇరుపక్షాల సమన్వయంతోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం సాధ్యమవుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన జాబితా రూపొందుతుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ఐఆర్‌కు సంబంధించిన సమాచారం, మార్గదర్శకాలు, అవసరమైన సహాయం అందుబాటులో



ఉంటుందని చెప్పారు. ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే విధుల్లో ఉన్న బీఎల్వోలు వెంటనే నివృత్తి చేసి అవసరమైన సహకారం అందిస్తారని తెలిపారు. ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్వోలు, బిఎల్ఏ సాయిని అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



ప్రజాదివాస్

ఆదివారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల నియోజకవర్గం లోని అర్హులైన లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 45 మంది లబ్ధిదారులకు 20 లక్షల 91900 వేల రూ విలువగల చెక్కులను పంపిణీ చేశామని అన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల సీఎంఆర్ ఎఫ్ చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు.

# నీళ్లు అడిగితే రక్తం చల్లుతామంటారా?: సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై చల్మెడ ధ్వజం

**- అలా మాట్లాడటం సీఎం హోదాకు తగునా?: హన్మాజీపేటలో చల్మెడ ఆగ్రహం**
**- గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం**

ప్రజాదివాస్

అవగాహన లోపంతోనే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని, రైతులకు సాగునీరు అందించడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతాంగానికి సాగునీరు అందించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకు దిగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులపై సీఎం రేవంత్ రెడ్డి తన హోదాను మర్చిపోయి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతులకు సాగునీరు ఎప్పుడు అందిస్తారని ఓ విలేఖరి నిన్నటి ప్రెస్ మీట్‌లో ప్రశ్నిస్తే... దానికి సమాధానం చెప్పలేక, కేటీఆర్, హరీష్ రావుల రక్తంతో పంటలను తడుపుతానని సీఎం మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.




కన్నేపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఇవ్వాలని అడిగితే... మమ్మల్ని కోసి, మా రక్తాన్ని పంటలపై చల్లుతానని అనడం ఒక ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషేనా అని చల్మెడ లక్ష్మీ నరసింహారావు నిలదీశారు. ఇకనైనా రైతులపై కక్ష సాధింపు చర్యలు మానుకొని, తక్షణమే సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ సమష్టిగా పనిచేసి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలి

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

ప్రజాదివాస్



హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మండలాల వారిగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ డాటాను పరిశీలించారు. సర్ కార్యక్రమం పై అప్రమత్తంగా ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిగించేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను విజయవంతం చేయడాన్ని పార్టీ శ్రేణులు బాధ్యతగా తీసుకోవాలని, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ఓటర్లు అవసరమైన దరఖాస్తులు సకాలంలో సమర్పించేలా సహకరించాలని కోరారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఒక్క అర్హుడూ ఓటరు జాబితాకు దూరం కాకుండా పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పని చేయాలని అన్నారు.

# ఓటు హక్కు - మన బాధ్యత

## ఎస్ఐఆర్ ఫారాల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సామల్ల దేవరాజ్

ప్రజాదివాస్

ఈరోజు వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ – 2026 కార్యక్రమంలో భాగంగా కంచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ఫారాల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఎన్నికల అధికారులు మరియు బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొని ప్రజల నుండి ఎస్ఐఆర్



ఫారాలను స్వీకరించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, తొలగింపు, సవరణలకు సంబంధించి ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజ్ గారు మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఎవరూ ఓటు హక్కు కోల్పోవద్దని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నందిగామ మెగా లోక్ అదాలత్ లో కంచికచర్ల ఎక్సైజ్ లో 66 కేసులు పరిష్కారం

ప్రజాదివాస్



ఎన్టీఆర్ జిల్లా నందిగామ కోర్టులో నిర్వహించిన మెగా లోక్ అదాలత్ లో కంచికచర్ల ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నమోదైన వివిధ కేసులు పరిష్కారమయ్యాయి మొత్తం 66 కేసులకు సంబంధించి రూ. 88,879 జరిమానాగా వసూలు చేసినట్లు కంచికచర్ల ఎక్సైజ్ సీఐ అష్రఫున్నిసా బేగం తెలిపారు లోక్ అదాలత్ లో ఎక్సైజ్ శాఖకు సంబంధించిన పెండింగ్ కేసులను సత్వర పరిష్కారం చేసేందుకు ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేశారు కంచికచర్ల ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం స్మగ్లింగ్ అక్రమ నిల్వ బెల్ట్ షాపులకు సంబంధించిన 66 కేసులను పరిష్కరించి జరిమానాలు విధించారు ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ అష్రఫున్నిసా బేగం మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరగా పరిష్కారమవుతున్నాయి ప్రజలు చట్టాన్ని గౌరవించి అక్రమ మద్యం విక్రయాలకు స్మగ్లింగ్ కు పాల్పడవద్దు పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు కోర్టు సిబ్బంది ఎక్సైజ్ అధికారులు న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మెగా లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి రెండు వైపులా లబ్ధి చేకూరిందని అధికారులు పేర్కొన్నారు

# సంకెపల్లిలో శ్రీ సాయి ఇండస్ట్రీస్ ప్రారంభం.. పారిశ్రామికాభివృద్ధికి మరో అడుగు

**- శ్రీ సాయి ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలపై ఆశాభావం**

ప్రజాదివాస్

వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి ఇండస్ట్రీస్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీస్ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆది శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి సంస్థను ప్రారంభించారు. అనంతరం పరిశ్రమలోని వివిధ విభాగాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కొత్త పరిశ్రమల స్థాపన వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. పారిశ్రామిక రంగ అభివృద్ధితో పాటు ప్రాంత ఆర్థిక ప్రగతికి కూడా ఇటువంటి పరిశ్రమలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తూ పరిశ్రమల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. పరిశ్రమ యాజమాన్యం ఆది శ్రీనివాస్‌కు స్వాగతం పలికి, సంస్థ వివరాలను తెలియజేసింది. ఈ కార్యక్రమంలో



ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, పరిశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# విధుల నిర్వహణలో గాయపడ్డ జనసైనికుడిని పరామర్శించిన జనసైనికులు

ప్రజాదివాస్





నందిగామ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన జనసైనికుడు సవరం సురేష్ తన వృత్తి విధులలో ఉండగా తీవ్రంగా గాయపడిన నేపథ్యంలో నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పూజారి రాజేష్ వారి నేతలతో ఇంటికి వెళ్లి పరామర్శించారు పార్టీ కార్యకర్తలకు కష్ట సమయాలలో అందిస్తున్న ఇన్సూరెన్స్ నగదు ప్రయోజనాన్ని అందేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు తక్షణ సహాయంగా 50 కేజీల బియ్యం కూరగాయలు కోడిగుడ్లు పండ్లు అందించి జనసైనికుల కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కామిశెట్టి వెంకటేశ్వరరావు పోలిశెట్టి వరుణ్ షేక్ మొహమ్మద్ షేక్ అజారుద్దీన్ రామిరెడ్డి గోపి చలమల రామారావు తెప్పలి కోటేశ్వరరావు బిజెపి నియోజకవర్గ నాయకులు బోనం రామిరెడ్డి పాల్గొని కార్యకర్తను పరామర్శించడం జరిగింది

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యారంగానికి విశిష్ట సేవలు అందించిన వ్యక్తి డాక్టర్ కె ఎల్ ఆర్

**- డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

ప్రజాదివాస్



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యారంగానికి విశిష్ట సేవలు అందించిన వ్యక్తి డాక్టర్ కె ఎల్ ఆర్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచలోని కె ఎల్ ఆర్ విద్యాసంస్థల అధిపతి దివంగత డాక్టర్ కె లక్ష్మారెడ్డి 15వ వర్ధంతిలి సందర్భంగా కె ఎల్ ఆర్ ఘాట్ వద్ద ఆయన విగ్రహానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కె ఎల్ ఆర్ విద్యాసంస్థల పేరుతొ వేలాది మందికి విద్యను చెప్పించిన వ్యక్తి కె ఎల్ ఆర్ అని కొనియాడారు. కె ఎల్ ఆర్ సతీమణి కె నాగమణి, కుమారుడు కె సిద్దార్థరెడ్డి, కుమార్తె సింధు, కుటుంబసభ్యులు కె శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డిలి లను కలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ కాల్వ భాస్కరరావు, కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న గౌడ్, వై వెంకటేశ్వర్లు (వైవీ ), బండి లక్ష్మణ్, గజ్జి శ్రీను, దండోరా శ్రీను, కొత్తపల్లి సోమయ్య, భావ్ సింగ్, బీ ఆర్ ఎస్ నాయకులు కాల్వ ప్రకాశరావు, పరంధామరెడ్డి, జర్నలిస్టులు సంజీవ్, చంద్ర నర్సింహారావు, ఆర్ కృష్ణమూర్తి, వెంకట రెడ్డి, వేలదండి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అన్మాన్ కార్మికుల, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**- అన్మాన్ కార్మికుల జిల్లా అధ్యక్షులు బూర వరుణ్ గౌడ్**

ప్రజాదివాస్



తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం,అధ్యక్షులు ఈశ్వరరావు, జెనరల్ సెక్రటరీ నలువాల స్వామి, ఎంపీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కంపెనీ అధ్యక్షులు ఆంజనేయులు,ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు బూర వరుణ్ గౌడ్ మాట్లాడుతూ గత ఏప్రిల్ నెలలో చేసిన సమ్మె,10 రోజుల అన్మాను కార్మికులకు కట్ చేసిన వేతనం డబ్బులు ఇప్పించాలని సంస్థలో రెగ్యులర్ ఉద్యోగులతో పాటు సమానంగా పనిచేస్తున్నందున అన్ని సమాన హక్కులు కల్పించాలని, సంస్థలో విలీనం చేయాలని, విలీనం చేసేలోపు హై స్కిల్డ్ వేతనం ఇవ్వాలని,కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు చేయాలని కోరారు.రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరరావు మాట్లాడుతూ మీ సమస్యలన్నింటినీ సీఎండీ వరుణ్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, జనరల్ సెక్రెటరీ స్వామి మాట్లాడుతూ అన్మాన్ కార్మికుల, న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, పరిష్కరించని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమానికి శ్రీకారం చుడతామని, న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడిసీఎల్ పది జిల్లాల అనుమాన్ కార్మికులు, ఆదిలాబాద్ పాండు,జనగాం ఆనంద్,లక్ష్మణ్, ఉమ్మడి కరీంనగర్ బాపుగౌడ్, రమేష్, వెంకటేష్, శివ, నరేష్, సాయి, పాల్గొన్నారు.

# ఫారెస్ట్ వేధింపులు. ఆపాలి సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి

ప్రజాదివాస్

ఫారెస్ట్ వేధింపులు ఆపాలి అని పోడు సాగుదారుల కు పట్టాలు ఇవ్వాలని జూలై 13 న సోమవారం భద్రాచలం ఐటిడిఏ ఆఫీస్ కార్యాలయం ముందు సమస్యలతో కూడిన ధర్నా ఉంది జిల్లా వ్యాప్తంగా సాగుదారుల రైతులు భద్రాచలం ఐటీడీఏ ఆఫీసుకి కదిలి రావాలని బూర్గంపాడు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు కృష్ణ సాగర్ ఉర్లదాసుపాడు గ్రామంలో జనరల్ బాడీ మీటింగ్ లో మాట్లాడుతూ అధికారంలో గతం లో ఉన్న బిఆర్ఎస్ 2018లో పట్టాలు సాగుదారులకు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు అదేవిధంగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి మీము అధికారంలోకి వస్తే సాగుదారుల రైతులకు పోడు రైతులకు పట్టాలు ఇస్తామని హామీలు ఇచ్చారు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తుంది ఇంత మట్టికి గిరిజన రైతులకు పట్టాలు ఇచ్చిన పాపాన పోలేదు ఆ రైతులు ఆవేదన చెందుతున్నారు ఆ గ్రామాలకి రోడ్లు లేవు కరెంటు సౌకర్యం మంచినీళ్లు అంగన్వాడి కేంద్రాలు లేవు అనేక ఇబ్బందులు పడుతున్నారని అందుకు వెంటనే ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఫారెస్ట్ వేధింపులు ఆపాలని మౌలిక సదుపాయాలు అమలు చేయాలని సోమవారం 13న ఐటీడీఏ కార్యాలయానికి పోడు సాగుదారుల రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని మన



హక్కులని కాపాడుకోవడానికి మీరందరూ కదిలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బద్దం రాజు ధోని రమేష్ సురేషు సోమయ్య భద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసులకు రాజ్యాధికారమే అన్ని సమస్యలకు పరిష్కారం,

**- మా ఊళ్ళో మా రాజ్యం కొరకై పోరాటాలు చేయండి - ఆదివాసి సేన సలహాదారులు గుండు శరత్**

ప్రజాదివాస్

ఆదివాసుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేఖ వైఖరికి నిరసనగా పోరాటాల చేపట్టాలని అందుకు మా ఊళ్ళో మా రాజ్యం నినాదంతో ముందుకు సాగాలని అప్పుడే రాజ్యాధికారం చేపడతామని ఆదివాసిసేన సంఘ సలహాదారులు గుండు శరత్ పిలుపు నిచ్చారు.ఆదివారంనాడు ,ములుగు జిల్లా సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం మేడారం కేంద్రంగా జరుగుతున్న ఆదివాసీసేన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో రెండవ రోజు ముఖ్యవక్తగా గుండు శరత్ ప్రసంగిస్తూ ఐదవ షెడ్యుల్ ప్రాంతాల్లో అక్రమ వలసలు అరికట్టయి ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని , దాని ఫలితంగా ఆదివాసి సంస్కృతి - సాంప్రదాయాలు, హక్కులు చట్టాలకు ముప్పు



పొంచి ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి నేటికి ఢబై తొమ్మిదేళ్లు అవుతున్న గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని అందుకు నిదర్శనం ఐటిడిఏ కేంద్రాల పనితీరు నిదర్శనమన్నారు. మైదాన ప్రాంత కులాలకు లేని గుర్తింపు ఇచ్చి, ఆదివాసుల ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కులనూ, అవకాశాలను హరించరన్నారు.పాలన వ్యవస్థలో వైఫల్యం చెందితే, ఆదివాసులు తమ స్వయంపాలన మండళ్లు ఏర్పాటు చేసుకునే వెసులబాటు రాజ్యాంగం కల్పించిదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటి వరకు ఖర్చు చేసిన చేసిన నిధులపై శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేసారు.తొలుత ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి బృందం మేడారం సమ్మక- పగిడిద్ద రాజం, సారాలమ్మ - గోవింద రాజల గద్దెలను సాంప్రదాయ పద్దతిలో పూజలను నిర్వహించి దర్శించుకున్నారు.రెండవ రోజు జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోయ, గోండు, కొండరెడ్డి, నాయకపోడ్, తోటి, మన్నేవార్ , ప్రధాన్, చెంచు తెగల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సమావేశంలో ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోవా దౌలత్ రావు, మడి సాయిబాబు లతో పాటు, రాష్ట్ర నాయకులు సోడే వెంకటేశ్వర్లు, కొమరం అనిల్ కుమార్, ఊకే రవి, చింత ఆరుణ, రాయిసిందం జంగు పటేల్, కొర్స నరేష్, పొదెం సమ్మయ్య, బల్మూరి రామస్వామి, యానక లక్ష్మీనారాయణ, శెట్టిపల్లి శ్రీను, కల్తీ నరేష్ , పోలెబోయిన ఆదిగారాయణ, వజ్జా జ్యోతి బస్సు, మూతి లక్ష్మి, ఆలం శ్రీను, వెంకట్, కాక సురేష్, బొల్లి శ్రీనివాస్, పూనెం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తరాలు మారిన మారని కుల వ్యవస్థ

**- పెగడపల్లి లో బోనాలతో గుడికి వెళ్ళిన దళితులకు అవమానం**

**- ఖండిస్తూ పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన మాజీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బొల్లి స్వామి**

ప్రజాదివాస్

తరాలు మారినా మారని కుల వ్యవస్థ ఈ సమాజంలో ఇంకా నడుస్తుంది అంటే సిగ్గుచేటు వివరాలలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం పెగడపల్లి గ్రామంలో బోనాలతో గుడికి వెళ్లిన దళిత మహిళలను గుళ్లోకి రానివ్వకుండా అవమానిచారు ఈ ఘటనపై స్పందించిన మాజీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు బొల్లి స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ జిల్లాలలో అక్కడక్కడ దళితుల పట్ల వివక్షత జరుగుతూనే ఉంది అంటూ మండిపడ్డారు కుల వ్యవస్థ వివక్షతలను వదిలిపెట్టి ముందుగా మనం అందరం భారతీయులం మనమందరం భారత్ మాత బిడ్డలం మనుషులందరూ దేవుని బిడ్డలేని మరిచిపోకూడదని అన్నారు మానవత్వం సోదర తత్వం మనిషి మదిలో మెదలాలని అందరం ఒకటిగా కలిసి జీవించాలని ఒకరి పట్ల ఒకరు మర్యాదగా మెలగాలి అని తెలిపారు అనంతరం దళితులపై జరుగుతున్న వివక్షతను నిర్మూలించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు



వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య ఆది జాంబవ రాష్ట్ర అధ్యక్షులు మేడి పోచయ్య రాష్ట్ర నాయకులు భూపెల్లి నారాయణ దొడ్డ బాపు పాతకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# లాడల్లా రమేష్ ఉపాధ్యాయుని సేవలు అభినందనీయం మడే పూర్ణిమ బిక్షపతి

**- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ**

ప్రజాదివాస్

ములుగు జిల్లా జాకారం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల మరియు కళాశాల లో అమోఘమైన సేవలు అందించిన లాడర్ల రమేష్ వ్యాయామ ఉపాధ్యాయుల వారి పదవీ విరమణ కార్యక్రమం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన బిక్షపతి హాజరై రమేష్ సుజాత దంపతుల ను నూతన





వస్త్రాలు బహుకరించి సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రమేష్ కాబట్టి ఆటలో నిష్ణాతులై ఉండి తన సుదీర్ఘ వ్యాయామ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎంతోమంది విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయిలో గొప్ప పేరు ప్రఖ్యాతలు వచ్చేలా కృషి చేశారని వారు వారి విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచి ఆ సర్టిఫికెట్స్ ద్వారా స్పోర్ట్స్ కోటాలో ఎంతోమంది విద్యార్థులు నేడు పోలీస్ డిపార్ట్మెంట్లో ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో మరియు అనేక డిపార్ట్మెంట్లో ఉద్యోగాల్లో స్థిరపడ్డారని ములుగు జిల్లాకు వారు చేసిన సేవలు చిరస్మరణీయమని వారి శిష్యులందరూ ములుగు జిల్లాలోని వివిధ రంగాల్లో ప్రజాసేవలో కూడా ముందుంటున్నారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.

# పేదల పాలిట వరంగా సీఎం రిలీఫ్ ఫండ్

## ఆర్థిక భరోసాతో కొత్త జీవితానికి చేయూత

ప్రజాదివాస్

మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డా. ఎ. చంద్రశేఖర్ గారి ఆదేశాల మేరకు 25 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.11,27,500/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) పేదలకు ఒక వరమని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డా. ఎ. చంద్రశేఖర్ అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు అనారోగ్యానికి గురై తమ సొంత ఖర్చులతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం, ఆ చికిత్సకు సంబంధించిన బిల్లులతో రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకుంటే, ప్రభుత్వం అర్హత మేరకు ఆర్థిక సహాయం అందజేస్తుందని ఆయన తెలిపారు. డా. చంద్రశేఖర్ గారి సూచనల మేరకు జహీరాబాద్, న్యాలకల్, కోహీర్, ఝరాసంగం మండలాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ.11,27,500/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కోహీర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, మండల అధ్యక్షులు హుగ్గెల్లి రాములు, సువర్ణ-మల్లన్న పాటిల్, పవన్ రాథోడ్, పట్టణ అధ్యక్షుడు నరేష్ గౌడ్, ముజాఫ్ఫర్, మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ మహిళా కాంగ్రెస్





అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, మాజీ పట్టణ అధ్యక్షుడు కండేం నర్సింలు, ఏఎంసీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, కౌన్సిలర్లు మహేష్, శిరీష రాణి, శ్రీకాంత్, సర్పంచ్ రాజ్‌కుమార్, చిన్న హైదరాబాద్ ప్రతాప్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థిక చేయూత అందించిన మాజీ మంత్రి డా. ఎ. చంద్రశేఖర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారుల వివరాలు షేక్ మునీరుద్దీన్ 19,000/- (అల్లిపూర్) సయ్యద్ కయ్యూమ్ 19,000/- (నాగులకట్ట, మాణిక్‌ప్రభు) ఎక్కెళ్లి కమలమ్మ 35,000/- (చిన్న హైదరాబాద్) నాగ్ శెట్టి 60,000/- (రాయల్ కాలనీ, జహీరాబాద్) అజామ్ 36,000/- (అల్లిపూర్) పోతాల శేఖర్ 60,000/- (హోతి (కె)) పూజారి చంద్రకాంత్ 60,000/- (గాంధీనగర్, జహీరాబాద్) గొల్ల శేఖర్ 60,000/- (బుచినెల్లి) పట్టి శకుంతల 35,000/- (హుగ్గెల్లి) జి. కిష్టయ్య 30,000/- (హుగ్గెల్లి) సయ్యద్ ఆమేర్ 50,000/- (రాంజోల్) మొహమ్మద్ అమీర్నుద్దీన్ 19,000/- (మద్రి) మ్యాతరి సంగీత 60,000/- (మనియార్పల్లి) ఎం.డి. మున్నవర్ 37,500 బడంపేట్ మ్యాతరి సంగీత 26,000మనియార్పల్లి తహరి విమలమ్మ 60,000 దిగ్వల్ కొత్తూర్ పద్మమ్మ 60,000 బిలాల్‌పూర్ పోతురాజ్ నవీన్ కుమార్ 60,000 పిచారగడి ముక్కన్నగారి మాణమ్మ 27,500 బిడకన్న హసీనా 37,500 మెదపల్లి గొల్ల పెంటమ్మ 20,000 బిడకన్న ఎం.డి. గౌస్ 60,000 (ఝరాసంగం) సుల్తాన్ సుమిత్రమ్మ 60,000 మెటల్‌కుంట బండమిది కనకరాజు 60,000 సంగారెడ్డి ఎస్.పీ. సంతోష్ 35,000 సంగారెడ్డి

# తుర్క కాష మండల అధ్యక్షుడు గా...ఎండీ నవాబ్.



ప్రజాదివాస్

జగదేవపూర్.జగదేకపూర్ మండలం పరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన ఎండి నవాబు ను. సంగం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తుర్క కాశ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ గౌస్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కరీం ఆదేశాల మేరకు ఆదివారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న తురక కాశ కులస్తులతో సమావేశం నిర్వహించి. జగదేవపూర్ మండల కమిటీ నీ ఏర్పాటు చేయగా మండల అధ్యక్షులు గా మహమ్మద్ నవాబ్, ఉపాధ్యక్షులు గా షేక్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి గా షేక్ షబ్బీర్, సహాయక కార్యదర్శి ఎండి హుస్సేన్ లను ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా మండలంలోని చాట్లపల్లి గ్రామ కమిటీ నీ ఏర్పాటు చేయగా గ్రామ అధ్యక్షులు గా ఎండి మహబూబ్, ఉపాధ్యక్షులు షేక్ షాదుల్లా ను ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు నావాబ్ మాట్లాడుతూ తమ పై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు సంఘం జిల్లా నాయకులకు, గ్రామాల సంఘం సభ్యులకు కృతజ్ఞతలు అని, అదేవిధంగా అన్ని వర్గాల కంటే తుర్క కాశలు కడు పేదరికాన్ని అనుభవిస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుననీ అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ నగర్ మహమ్మద్ అప్సర్, షరీఫ్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**- జిల్లా ప్రధాన కార్యదర్శిగా సూర్యవంశం పరుశ రాముడు ఎన్నిక**

ప్రజాదివాస్


వనపర్తి జిల్లా నూతన శాలివాహన సంఘం కమిటీ తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షుడు నడికుడి జయంతి రావు, ప్రధాన కార్యదర్శి పిలుపు మేరకు వనపర్తి జిల్లా శాలివాహన సంఘం స్టీరింగ్ కమిటీ నాయకులు బుద్దారం నరసింహ, బొడ్డుపల్లి నరసింహ వెంకటేష్, వనపర్తి టౌన్ కమిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సూర్యవంశం పరుశ రాముడును వనపర్తి జిల్లా శాలివాహన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన పరుశ రాముడు మాట్లాడుతూ, పూర్వకాలం నుంచి చేతివృత్తి ద్వారా కుమ్మరి శాలివాహనులు సమాజంలో విశిష్ట స్థానం సంపాదించుకున్నారని, ప్రస్తుతం ఆదరణ తగ్గిపోవడంతో అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రభుత్వం కుమ్మరి శాలివాహనుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మట్టి పాత్రల వినియోగాన్ని ప్రోత్సహించే విధానాలు అమలు చేయాలని కోరారు. ఇతర సామాజిక కార్పొరేషన్లకు నిధులు కేటాయించినట్లే శాలివాహన కార్పొరేషన్‌కు కూడా తగిన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కుమ్మరి కులస్తులలో ఐక్యత లోపించడం వల్లే సమాజం వెనుకబడిందని పేర్కొన్న ఆయన, జిల్లా కేంద్రంలో ఇప్పటికీ శాలివాహన సంఘం భవనం లేకపోవడం బాధాకరమన్నారు. పెద్దలు చూపిన మార్గంలో నడుస్తూ అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న సంఘం పెద్దలకు పరుశ రాముడు కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసిన తెలుగు నేషనల్ న్యూస్ చీఫ్ ఎడిటర్ యం. ఏ. ఖాజా

ప్రజాదివాస్



జాతీయ దినపత్రిక ప్రారంభోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయ కేంద్ర టిడిపి కార్యాలయం ఆత్మకూరు నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగు నేషనల్ న్యూస్ జాతీయ దినపత్రిక చీఫ్ ఎడిటర్ ఎం.ఏ. ఖాజా మొహిద్దిన్ మర్యాదపూర్వకంగా కలిశారు భారత ప్రభుత్వ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (=చీ×) నుండి సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఆమోదం పొందిన తెలుగు నేషనల్ న్యూస్ జాతీయ దినపత్రిక ప్రారంభోత్సవం సందర్భంగా కలిశారు ఈ సందర్భంగా చంద్రబాబు తెలుగు నేషనల్ న్యూస్ యాజమాన్యానికి సంపాదక వర్గానికి సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజలకు విశ్వసనీయమైన సమాచారాన్ని అందిస్తూ పత్రిక ఉన్నత ప్రమాణాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పత్రిక ప్రతినిధులు కే సతీష్, ఎం శ్రీనివాసరావు సిబ్బంది పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు

# జై వాసవీ జైజై వాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

## చదువులో రాణిస్తున్న ఆర్యవైశ్య విద్యార్థిని కి చేయూత

ప్రజాదివాస్

వాసవీ మాత విద్యాసేవ లో భాగంగా నందిగామలో చిరు వ్యాపారం చేసుకుంటున్న పెరుమాళ్ళ రాము రమ్యల కుమార్తె యశస్విని నందిగామ చైతన్య కాలేజీ లో 1స్ట ఇంటర్ ఠిఎంపీసీరి జాయిన్ అయింది వాళ్ళ ఇంటి ఆర్థిక పరిస్థితి బాగా లేనందున ఆ కుటుంబం నందిగామ ఆర్యవైశ్య సంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు వద్దకు వచ్చి మా కుమార్తె ఫీజు నిమిత్తం సహకారం అందించాలని కోరారు తక్షణం వారి పరిస్థితి తెలుసుకుని సహకారం అందించాలనే సంకల్పంతో నందిగామ కు చెందిన రిటైర్డ్ టీచర్ యలమంచిలి కనకరత్నం సానె బాబూరావు ఠిజిలేబిరి మట్టపల్లి నరసింహారావు ల వితరణతో 5,000-00 అందజేసి వాసవీ మాత విద్యాసేవకు తమ తోడ్పాటును అందించారు అయితే గత పదవ తరగతి పరీక్షల్లో ఈ పాప బాగా కష్టపడి చదువుకొని 584/600 ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించింది నెహ్రూ నగర్ లో ఉన్న యలమంచిలి ఠిచావారి కనకరత్నం టీచర్ నివాసం నందు నందిగామ ఆర్యవైశ్య సంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రుల సమక్షంలో యశస్విని కు 5,000 ఫీజు పారితోషికం డబ్బులను అందించి చదువు లో బాగా రాణించాలని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు



పబ్బతి జనార్ధనరావు మట్టపల్లి అనిల్ జూలూరి నాగేశ్వరావు పులిపాటి సత్యం దార్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ రాష్ట్ర మైనారిటీ మహిళా కార్యదర్శి షేక్ షహనాజ్ బేగం ఘనంగా జన్మదిన వేడుకలు

ప్రజాదివాస్

వీరులపాడు మండలం మాజీ జడ్పీటీసీ షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రస్తుత వైసీపీ రాష్ట్ర మైనారిటీ మహిళాకార్యదర్శి షేక్ షహనాజ్ బేగం జన్మదిన వేడుకలు



ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడ్డాయి ఈ ప్రత్యేక వేడుకల్లో దుబాయ్ కరిముల్లా కట్టప్ప హీనా సోహైల్ మోహిన్ మరియు కుటుంబసభ్యుల సమక్షంలో షహనాజ్ బేగం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు షహనాజ్ బేగం సేవా కార్యక్రమాలు వైసీపీ నాయకత్వం మరియు సమాజ అభివృద్ధికి అందిస్తున్న విశేష కృషిని ప్రశంసిస్తూ ఆమె మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయి ఈ సందర్భంగా అందరూ కలిసి కేక్ కట్ చేసి దుస్సాలువకప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఆమెకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు

# ఇరానీ చాయ్ షాపులో కుర్చీలు లేక టీ ప్రియులకు ఇబ్బందులు




ప్రజాదివాస్

నందిగామ పట్టణంలోని రైతు పేట ప్రాంతంలో ఉన్న ఆల్ఫా ఇరానీ చాయ్ దుకాణానికి వెళ్లే టీ ప్రియులు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పనుల్లో బిజీగా ఉన్న సమయంలో కొంత ఉపశమనం కోసం టీ తాగేందుకు వచ్చే వినియోగదారులకు కూర్చునేందుకు కుర్చీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా వయసు మీద పడిన వారు నిలబడి టీ తాగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయాన్ని దుకాణ యజమాని దృష్టికి తీసుకెళ్లగా కుర్చీల ఏర్పాటు విషయంలో సరైన సమాధానం ఇవ్వలేక మౌనం వహించారని వినియోగదారులు తెలిపారు ఆల్ఫా ఇరానీ చాయ్ దుకాణంలో కనీస సౌకర్యాలు కల్పించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని టీ ప్రియులు కోరుతున్నారు వినియోగదారుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని కూర్చునే ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు

# నషా ముక్తి భారత్ అవగాహన కార్యక్రమం

ప్రజాదివాస్




నషా ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా కంచికచర్ల మండలం కీసర గ్రామం సెయింట్ లాసాల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై కంచికచర్ల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆశ్రఫున్నీసా బేగం అవగాహన కలిగించారు ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ ఆశ్రఫున్నీసా బేగం మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఏకాగ్రతతో ఉండాలని ఉన్నతమైన ఆలోచనలతో ఎదగాలని పెద్దలపట్ల భయభక్తులతో గౌరవంతో ఉండాలని తెలియజేశారు అదేవిధంగా మత్తుపదార్థాన్ని సేవించినట్లయితే జీవితాలు నాశనం అవుతాయని కేసులలో ఇరుక్కున్నట్లయితే భవిష్యత్తు పాడవుతుందని ఎవ్వరు కూడా మత్తు పదార్థాల జోలికి వెళ్ళకూడదని ఆమె హెచ్చరించారు ఎవరైనా మత్తు పదార్థాన్ని సేవిస్తున్నట్లు తెలిసినట్లయితే తమకు సమాచారాన్ని అందించాలని లేదా టీచర్లకు తెలియజేయాలని సీఐ తెలిపారు

ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జేవియర్ థాంసన్ ఉపాధ్యాయ బృందము ఎక్సైజ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# నూతన పేరెంట్స్ కమిటీని ఎన్నుకున్న అడవిమల్లెల గురుకుల కళాశాల

ప్రజాదివాస్




ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం అడవి మల్లెల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో టీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ వారి ఆదేశాలు కారం నూతన పేరెంట్స్ కమిటీ ఎన్నిక పూర్తయింది ఎన్నికకు సంబంధించిన వివరాలను కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి జి విజయ కుమారి ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు నూతన కమిటీ ప్రెసిడెంట్ గా శ్రీమతి నల్లాంటి సింధుజ వైస్ ప్రెసిడెంట్ గా శ్రీమతి కె అరుణ ఎంపికయ్యారు అలాగే కమిటీలో ఐ శారద కే లక్ష్మీనారాయణ మాణిక్యాలరావు తదితరులు సభ్యులుగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ప్రిన్సిపల్ అభినందించారు కళాశాల ఎదుగుదలకు వారి సహాయ సహకారాలు ఎంతో అవసరం అని పేర్కొంటూ అందుకు తగిన విధంగా సహకరించాల్సిందిగా ఆమె కోరారు

# పెబ్బేరులో వి.ఏ. కన్వెన్షన్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



ప్రజాదివాస్

పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన వల్లపురెడ్డి భాను ప్రకాశ్ రెడ్డి నూతనంగా నిర్మించిన వి.ఏ. కన్వెన్షన్ హాల్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెబ్బేరు పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతూ విస్తరిస్తోందని, అలాంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ మినీ కన్వెన్షన్ హాల్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కుటుంబ వేడుకలు, సామాజిక కార్యక్రమాలు, వివిధ శుభకార్యాల నిర్వహణకు ఈ హాల్ అనువైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన సౌకర్యాలతో వి.ఏ. కన్వెన్షన్ హాల్‌ను నిర్మించిన వల్లపురెడ్డి భాను ప్రకాశ్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# యాస్.ఐ.ర్ నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి. బాన్సువాడ ఆర్డిఓ

ప్రజాదివాస్

యాస్.ఐ.ర్ నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని బాన్సువాడ ఆర్డిఓ రవీందర్ రెడ్డి, అధికారులకు సూచించారు. పోతంగల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న సర్ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉంటే ఏడాది జైలు శిక్ష ఉంటుందని అన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకున్న ప్రజలందరూ, త్వరగా పూర్తిచేసి తిరిగి బీ ఎల్ వో లకు ఇవ్వాలని కోరారు. ఒకవేళ మీకు ఫారాలు నింపడానికి రాకుంటే,




ఇబ్బందులు ఉంటే తహసిల్దార్, ఎంపీడీవో, బిఎల్వోలు, ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారని వారి సహాయం తీసుకోవాలని అన్నారు. మీరు తీసుకున్న ఎన్యుమరేషన్ ఫారాలను వారం రోజుల్లోగా తిరిగి ఇవ్వాలని ఒకవేళ మీరు తిరిగి ఇవ్వకపోతే ఓటు హక్కును కోల్పోతారని అన్నారు. ఇప్పటి వరకు మండల మొత్తం పరంగా జులై 12 నాటికి 100% గాను, 65% పూర్తయిందని మిగతా 35 % కూడా త్వరగా పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సందీప్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ సంగమేశ్వర్, సర్పంచ్, కల్లూరి సంధ్య హన్మాండ్లు, ఎంపీడీఓ చందర్, నయబ్ తహసిల్దార్ హజీజ్, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ బీఎల్ వో లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వరకోకిల జానకికి అక్షరాంజలి మంత్రి దామోదర రాజనర్సింహ

ప్రజాదివాస్

మూగబోయిన జానకి గొంతు ఈ రోజు మౌనమైనా, మరలిరాని లోకానికి చేరిన ఆమె స్వరం మాత్రం మరపురాని పాటగా యుగయుగాలు మార్మోగుతూనే ఉంటుంది. మీ గీతాలు మాలో ఓంకార నాదాలై ప్రతి హృదయంలో భక్తిని, ప్రేమను, మానవత్వాన్ని మేల్కొలిపే నిత్య సంగీత వేదాలుగా నిలిచిపోయాయి. ప్రకృతి వయలు పరవశించే గాలులై, ప్రవహించే నదులై, మీ స్వర మాధుర్యం భూమిని ఆకాశాన్ని ఒకే రాగంలో ముంచెత్తింది. అమ్మ ఒడిలో నిద్రపుచ్చే లాలి పాటలై, ప్రతి ఇంటి గుండె చప్పుడై, ప్రతి శిశువు చిరునవ్వులో మీ గొంతు చిరంజీవిగా నిలిచింది. స్వరమాధుర్యంలో మకరందం జారిన ప్రతి గీతం, వినేవారి మనసులను మైమరపింపజేసే అమృతధారగా శాశ్వతమైంది. లలిత కళల అలల సొగసులన్నీ మీ గానంలో ఒదిగిపోయి, సంగీతానికి కొత్త సౌందర్యాన్ని, కొత్త సుగంధాన్ని ప్రసాదించాయి. ప్రవహించే నదుల సవ్వడుల్లోనూ, గులక శిలలపై పలికే సప్తస్వరాల ప్రతిధ్వనుల్లోనూ, జానకి గొంతు మధుర స్వరాలు నిత్యం వినిపిస్తూనే ఉంటాయి. మీరు ఆలపించిన ప్రతి రాగం కాలాన్ని జయించిన కావ్యమై, తరతరాల గుండెల్లో చెరిగిపోని సంగీత సంతకంగా నిలిచిపోయింది. స్వరానికి సరస్వతి రూపమై, భావానికి భాష్యమై, సంగీత ప్రపంచానికి శాశ్వత వెలుగై వెలసిన మీ జీవితం ఒక మహోన్నత గానయజ్ఞం. జానకమ్మా... మీ దేహం మౌనమైనా, మీ స్వరం చిరంజీవి; మీరు




మరలిరాని లోకానికి వెళ్లినా, మీ పాటలు ఈ నేల ఉన్నంతకాలం తెలుగు గుండెల్లో నిత్య నాదాలై మార్మోగుతూనే ఉంటాయి. సిలారపు దామోదర రాజనర్సింహ

# దేశవ్యాప్తంగా చెట్లు నాటాలి ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి అనే సంకల్పం

**- భారతదేశము మొత్తం సైకిల్ పై యాత్ర**

ప్రజాదివాస్

దేశ వ్యాప్తంగా చెట్లు నాటాలి తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి అనే సంకల్పంతో భారత దేశం మొత్తం సైకిల్ పై తిరిగి ప్రజలకి అవగాహన కల్పించాలని సదుద్దేశంతో సైకిల్ పై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నీ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎర్రగొండ పాలేం పట్టణానికి చెందిన చిట్టి వెంకట రెడ్డి అనే యువకుడు 01/07/2026 తారికున ఎర్రగొండ పాలెం లో బయలుదేరి



తెలంగాణ రాష్ట్రం మొరంపల్లి బంజర మీదుగా ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం లోకి వెళ్ళే సందర్భం లో మొరం పల్లి బంజర వచ్చిన సందర్భం లో ఆయనని కలిసి వాటర్ బాటిల్ బ్రెడ్ ప్యాకెట్ అంద జేసి సంఘీభావం తెలియజేసిన ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ మరియు దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు ఆధార్ పార్టీ అశ్వరావుపేట పేట నియోజక వర్గం ఇంచార్జ్ ఊకె ముత్తయ్య దొర ఆయనకింసంగిభావం తెలిపారు ఇలాంటి ప్రజల్లో జాతీయ భావం కలిగించే కార్యక్రమాలు కి ఎప్పటికీ మా మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియ జేశారు. సైకిల్ యాత్ర ద్వారా మొరం పల్లి బంజర వచ్చే నాటికి 450కిలోమీటర్లు యాత్ర పూర్తి చేసి ముందుకు కొనసాగింది

# వికసిత్ తెలంగాణ లో గిరిజనులకు స్వయం పాలన

**- సమ్మక్క పూజారి సిద్ధబోయిన సురేందర్**

ప్రజాదివాస్

ఆదివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో ములుగు జిల్లా శ్రీ సమ్మక్క పూజారి సిద్ధబోయిన సురేందర్ ముఖ్య అతిథిగా సమావేశం హాజరుకావడం చేయడం జరిగింది ఈ సమావేశం చెరుకుల గోపి అధ్యక్షత న ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్య అతిథి సిద్ధబోయిన సురేందర్ మాట్లాడుతూ వికసిత తెలంగాణ కోసం ఆదివాసి ప్రజలం అందరం కల్సి పని చేయాలని పిలుపు ఇచ్చారు ప్రతి గిరిజన గ్రామంలో పిసా చట్టం అమలు జరగాలి, ప్రతి గిరిజన గ్రామంలో పోడు భూముల పత్రం సర్వే చేసి హక్కు పత్రాలు మంజూరు చేయాలి అన్నారు, ఐటిడిఎ లో 29 శాఖలు పునర్వ్యవస్థీకరణ చేయాలని అన్నారు గిరిజన ప్రాంతం లో విద్య కోసం, ఆరోగ్య భద్రతా కోసం ప్రత్యేక బడ్జెట్ కేటెంచాల కేంద్ర ప్రభుత్వ పథకాలు పీ యం జన్మన్, దర్తి అబా జనజాతి ఉత్కళ యోజన లాంటి కేంద్ర పతాకాలు అమలు చేయాలి అన్నారు, కొమరం భీమ్, బిర్సా ముండా, స్ఫూర్తి తో వికసిత తెలంగాణ సాధించుకుందాం అన్నారు జల్



జంగిల్ జమీన్ రక్షణ మన సామాజిక బాధ్యత అన్నారు ఈ కార్యక్రమం లో నాయకులు పి రవీందర్, గోపి, రాజు, మదన్ తో పాటు ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# ఎస్ ఎస్ కే మహిళ చిట్టి గ్రూప్ వారు ఎస్ ఎస్ కె సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ న్యాయవాది, సెక్రెటరీ డీకే రాజేష్ కు సన్మానం

ప్రజాదివాస్



ఆర్మూర్ ఎస్ ఎస్ కె మహిళా చిట్టి గ్రూప్ మహిళలు ఎస్ ఎస్ కె సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ సెక్రెటరీ డీకే రాజేష్ సన్మానం చేశారు, అధ్యక్షుడు గటడి ఆనంద్ మహిళలకు ప్రతినిత్యం ఏ పనైనా అందుబాటులో ఉంటానని రాబోయే రోజులలో మహిళలకు 100% సహకారం అందిస్తానని తెలిపారు. ఖాందేశ్ సంగీత , గటడి స్వాతి , డీజే సులోచన ,, గటడి జయశ్రీ , బచ్వాల్ శాంతి , బోచ్కర్ వీణ , గటడి శిరీషా , విద్యారాణి , ప్రమీల , గీత , లక్ష్మి , ప్రేమ ,మధులత , వీణ ,డీజే హేమలత , శీతల్ , సునీత జెస్సు లలిత , సత్పుతే మంజుల , అంజలి , గంగామణి తదితరులు పాల్గొన్నారు.

# 96,81,855 మంది చిన్నారులకు

## ఆల్బెండజోల్ట్యాబ్లెట్స్ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ

**– రాజ్‌భవన్ స్కూల్‌లో ప్రారంభించనున్న ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**



ప్రజాదివాస్

పిల్లల్లో నులిపురుగుల (నట్టలు) సమస్యను నివారించేందుకు, సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఆల్బెండజోల్ ట్యాబ్లెట్లు పంపిణీ చేయడానికి ఆరోగ్యశాఖ ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు. విద్యాశాఖ, మహిళా–శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సున్న 96,81,855 మంది చిన్నారులు, విద్యార్థులకు అల్బెండాజోల్ మాత్రలు వేయనున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒకే రోజు(జూలై 13, సోమవారం) కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. జూలై 13న ఏ కారణంతోనైనా మాత్ర వేయించుకోలేకపోయిన పిల్లలకు జూలై 20న మాప్-అప్ కార్యక్రమం ద్వారా తప్పనిసరిగా మాత్ర వేయాలని ఆరోగ్యశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. 1 నుంచి 19 సంవత్సరాల వయసున్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా విజ్ఞప్తి చేశారు. పిల్లల్లో నులిపురుగులు ఉండడం వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం, బరువు తగ్గడం వంటి సమస్యలు వస్తాయని మంత్రి వివరించారు. ఈ సమస్యల కారణంగా చదువుపై పిల్లల శ్రద్ధ తగ్గిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. నులిపురుగులు బయటకు కనిపించకపోయినా పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని మంత్రి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో తప్పనిసరిగా ఆల్బెండజోల్ వేయించాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, అంగన్‌వాడీ సెంటర్లలో సోమవారం నాడు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, ఈ సమాచారాన్ని పిల్లల తల్లిదండ్రులందరికీ షేర్ చేయాలని మంత్రి ప్రజలను కోరారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం మాత్రలు వేయడంతోనే ముగిసిపోదని మంత్రి పేర్కొన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన తాగునీరు ఉపయోగించడం, పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి తినడం వంటి మంచి అలవాట్లపై కూడా పిల్లలకు, వారి తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. అల్బెండాజోల్ మాత్రల ద్వారా నులిపురుగులను సమర్థవంతంగా నివారించవచ్చని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. ఈ మాత్ర వల్ల నులి పురుగుల సమస్య తొలగిపోయి పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని, తిన్న ఆహారంలోని పోషకాలు శరీరానికి బాగా అందుతాయని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని, చదువుపై ఏకాగ్రత, నేర్చుకునే సామర్థ్యం కూడా మెరుగుపడుతాయని ఆమె వివరించారు. ఆల్బెండజోల్ ట్యాబ్లెట్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని సంగీత వెల్లడించారు. పాఠశాలకు వెళ్లని పిల్లలను ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ సహాయకులు గుర్తించి సమీప అంగన్‌వాడీ కేంద్రాలకు తీసుకొచ్చి మాత్ర వేయిస్తారని తెలిపారు. ట్యాబ్లెట్లను ఇంటి వద్దకు తీసుకెళ్లవద్దని, నిపుణుల పర్యవేక్షణలోనే పిల్లలు ఈ ట్యాబ్లెట్ వేసుకోవాల్సి ఉంటుందని తల్లిదండ్రులకు ఆమె విజ్ఞప్తి చేశారు. ట్యాబ్లెట్ వేయించడానికి ముందు పిల్లలకు తప్పనిసరిగా ఆహారం తినిపించాలని, ఖాళీ కడుపుతో ట్యాబ్లెట్ వేయించొద్దన్నారు.

**వయస్సును బట్టి మాత్ర మోతాదు:**

- 12 సంవత్సరాలు: సగం ట్యాబ్లెట్.. నీళ్లలో కలిపి ఇవ్వాలి.
- 23 సంవత్సరాలు : ఒక మాత్రను నీళ్లలో కలిపి ఇవ్వాలి.
- 319 సంవత్సరాలు : ఒక మాత్రను బాగా నమిలి మింగాలి.

# కీ.శే. బుడిగె రవి కుమార్ శిరీష దంపతుల దశదినకర్మ సందర్భంగా బాల్యమిత్రులు 35,500 ఆర్థిక సాయం

ప్రజాదివాస్



చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన బుడిగే రవికుమార్, శిరీష దంపతుల విషాదకర ఆత్మహత్య ఘటన అందరికీ తెలిసిందే. వారి దశదినకర్మ సందర్భంగా రవికుమార్ బాల్యమిత్రులు నివాళులర్పిస్తూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రవికుమార్ మా బాల్య స్నేహితుడు మాత్రమే కాదు, స్నేహానికి మారుపేరు. ఎప్పుడూ అందరితో ఆనందంగా, ఆప్యాయంగా ఉండే అతను ఇక మా మధ్య లేకపోవడం ఎంతో బాధాకరం అని కన్నీరుమున్నీరయ్యారు. అనంతరం రవికుమార్ పిల్లలను పరామర్శించి, వారు ధైర్యంగా ఉండాలని, భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తమ స్నేహబంధానికి గుర్తుగా బాల్యమిత్రులంతా కలిసి రూ.35,500 ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బాల్యమిత్రులు తమ ఐక్యతను, స్నేహబంధాన్ని చాటుకుంటూ, రవికుమార్ కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు.

# జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని జన సైనికులు పూజలు నిర్వహించరు

ప్రజాదివాస్



జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ శ్రీ పృథ్వీశ్వర స్వామి వారి దేవాలయం (నడకుదురు) మరియు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవస్థానం మోపిదేవిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఆ పరమేశ్వరుడు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి అనుగ్రహంతో పవన్ కళ్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలోకి తిరిగి రావాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం ఈ కార్యక్రమంలో నందిగామ రాజా సొసైటీ చైర్మన్ కొట్టె హరికృష్ణ (బద్రి) పురంశెట్టి నాగేంద్ర తోట మణికంఠ ప్రసాదపు కేధర్ నాథ్ సూర్య వెంకట్రావు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది

## – అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి

ప్రజాదివాస్

ఆందోల్ నియోజకవర్గం లోని అల్లదుర్గ్ మాండల్ రాంపూర్ గ్రామంలో శ్రీమతి సంతోష రాజు ,నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఈరోజు రిబ్బన్ కటింగ్ చేసి ఘనంగా ప్రారంభించిన అల్లదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషా రెడ్డి గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మన ప్రియతమా నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం మన ప్రియతమ నేత బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి కీ దక్కిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో , గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు సుభాష్ రావు, డిసిసి జిల్లా కార్యదర్శి బాలకిషన్, సర్పంచ్ లు శేశి రెడ్డి, వీరన్న పటేల్,గ్రామ పార్టీ అధ్యక్షుడు సాయిలు ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ మహేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, రఘురాం రెడ్డి, బాల్రాజ్,శ్రీనివాస్, బేతయ్య, శ్రీను, సాయిలు,



ప్రవీణ్ గౌడ్, బేతాయ, షరీఫ్, దుర్గయ్య, సురేందర్,విరికి మర్యాద పూర్వకంగా శాలువ తొ సత్కరించారు సీనియర్ నాయకులు , కార్యకర్తలు మరియు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం లోనే సొంతింటి కల నెరవేరింది

**– ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్**

ప్రజాదివాస్



ఆందోల్ నియోజకవర్గం లోని టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని .నిర్మించిన ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సర్పంచ్ సుధాకర్, టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, ప్రారంభించారు , కార్యక్రమంలో , ఉప సర్పంచ్ మేకల కాడి శంకరయ్య ,మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రెసిడెంట్ షేక్ మజహర్, మెదక్ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి అశీల సాగర్, వార్డ్ మెంబర్ సదాశివ గౌడ్ , సల్ల అనిల్ సోలాపూర్ రాజు , కుమ్మరి ధనుంజయ,కాంగ్రెస్ పార్టీ నాయకులు. పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిరుపేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోహిర్‌లో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం.



ప్రజాదివాస్

కోహిర్ మండల్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఇటీవల నూతన మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులను నియమించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సువర్ణ మల్లన్న పాటిల్ బాధ్యతలు చేపట్టారు. ఆదివారం కోహిర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డితో కలిసి సువర్ణ మల్లన్న పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం నిర్ణయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అందరూ సమన్వయంతో, ఐక్యతతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మున్సిపల్ చైర్మన్ అశోక్, మాజీ జడ్పీటీసీ రాందాస్, సర్పంచ్‌లు విద్యాసాగర్, విష్ణు, అశోక్, సయ్యద్ అహ్మద్, లియాఖత్, రాజుకుమార్, అనిల్, వీరారెడ్డి, అమృతప్ప, కౌన్సిలర్ శీరీష, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, శంషూర్ అలీ, ముజఫర్, జీవరత్నం, జగదీశ్ రెడ్డి, కవెల్లి కృష్ణ, షౌకత్ అలీ, మాణికప్ప, మల్లికార్జున్ పాటిల్, బాపూజీ, మధుసూదన్ రెడ్డి, మామిడ్గి నర్సింలు, ఎక్బాల్, మునీర్ పాటిల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సంగీత ప్రపంచంలో మహోన్నత శిఖరాన్ని కోల్పోయాం: చిరంజీవి



ప్రముఖ గాయని ఎస్.జానకి మృతిపై టాలీవుడ్ అగ్రనటులు చిరంజీవి, బాలకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమెతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. జానకమ్మ మరణవార్త తన హృదయాన్ని కలచివేసిందని చిరంజీవి అన్నారు. తన సినీ ప్రయాణంలో ఎన్నో మరపురాని పాటలకు ఆమె అపురూపమైన గాత్రాన్ని అందించారని గుర్తు చేసుకున్నారు. ఈరోజు సంగీత ప్రపంచంలోని ఓ మహోన్నత శిఖరాన్ని కోల్పోయామంటూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు."నా కెరీర్‌లో ప్రేక్షకులు ప్రేమగా గుర్తుంచుకున్న ఎన్నో పాటల వెనుక జానకమ్మ గారి మధుర గాత్రం ఉంది. ఆ పాటలు వినిపించిన ప్రతిసారీ ఆ రోజులు.. ఆ జ్ఞాపకాలు.. మళ్లీ కళ్ల ముందు సజీవంగా నిలుస్తాయి. జానకమ్మ గారు ఒక గాయని మాత్రమే కాదు.. భావాన్ని స్వరంగా మార్చిన అసాధారణ కళాకారిణి. ఆమె పాడిన ప్రతి పాట ఒక జ్ఞాపకం.. ఒక అనుభూతి.. ఒక జీవితకాలపు అనుబంధం. ఆమె గానం ఎన్నో తరాలకు స్ఫూర్తిగా, మన జీవితాలకు నేపథ్య సంగీతంగా చిరకాలం మార్మోగుతూనే ఉంటుంది. ఎస్.జానకి కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు, ఆమెను అభిమానించే కోట్లాది సంగీతాభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. జానకమ్మ గారు.. మీ స్వరం ఎప్పటికీ అమరం" అని పేర్కొన్నారు.

**భారతీయ చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటు: బాలకృష్ణ**

అద్భుత గాత్రంతో భారతీయ సంగీత ప్రపంచంలో చెరగని ముద్ర వేసిన జానకమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని బాలకృష్ణ అన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. "గాన కోకిల, లెజెండరీ సింగర్ ఎస్. జానకమ్మ ఇక లేరనే వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తన మధురమైన గళంతో దశాబ్దాల పాటు కోట్లాది మంది సంగీతాభిమానులను అలరించిన జానకమ్మ మరణం.. యావత్ భారతీయ చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటు. మా నాన్న, స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రాలతోపాటు, నా సినిమాల్లోనూ ఆమె పాడిన ఎన్నో పాటలు ఎప్పటికీ ప్రజాదరణ పొందుతూనే ఉంటాయి. మా కుటుంబంతో ఆమెకు దశాబ్దాల అనుబంధం ఉంది" అని బాలకృష్ణ అన్నారు.

# 'రాకా'.. నాలుగు వేర్వేరు పాత్రల్లో అల్లు అర్జున్?








అగ్ర నటుడు అల్లు అర్జున్ హీరోగా, దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ మూవీ 'రాకా' . ప్రస్తుతం సెట్స్‌పై ఉన్న భారతీయ ప్రతిష్ఠాత్మకమైన చిత్రాల్లో ఇదీ ఒకటి. అయితే ఈ మూవీలో అల్లు అర్జున్ నాలుగు వేర్వేరు పాత్రలు పోషించనున్నట్లు సమాచారం. తాత, తండ్రి, ఇద్దరు కొడుకులుగా కనిపించనున్నారని టాక్. ఒకవేళ అదే నిజమైతే ఇది ఆయన సినీ కెరీర్‌లోనే ఫస్ట్ మల్టిపుల్ రోల్ సినిమాగా నిలుస్తుంది. ఈ మూవీలో మొదట అట్లీ డబుల్ రోల్ ప్లాన్ చేశారట. తండ్రి, తాత పాత్రలకు వేరే నటులను తీసుకోవాలనుకున్నారు. కానీ, అల్లు అర్జున్ నాలుగు పాత్రలను తానే చేస్తానని అన్నారట. మొదట్లో అట్లీకి సందేహం ఉన్నా, లుక్ టెస్ట్ తర్వాత ఇదే సినిమాకు ప్లస్ అవుతుందని భావించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ఇక ఈ మూవీలో దీపికా పదుకొణె కథానాయిక. గ్లోబల్ స్థాయిలో ఎప్పుడూ చూడని విజువల్స్ ఇందులో ఉంటాయని అట్లీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం ముంబైలో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. 2027లో ఈ భారీ ప్రాజెక్ట్ ప్రపంచవ్యాప్తంగా పలు థియేటర్లలో విడుదల కానుంది.

# ధనుష్.. 'తమిళ మురుగన్'



తమిళ కథానాయకుడు ధనుష్ కొత్త చిత్రాన్ని ప్రకటించారు. వెట్రి మారన్ దర్శకత్వంలో 'తమిళ మురుగన్' అనే సినిమాని పట్టాలెక్కించనున్నారు. ఈ విషయాన్ని శనివారం అధికారికంగా ప్రకటిస్తూ.. ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. అందులో ధనుష్ చేతిలో వేల్ ఆయుధాన్ని పట్టుకుని ఏనుగుపై యుద్ధ భూమిలోకి వస్తున్నట్లుగా ఆసక్తికరంగా కనిపించారు. "శాశ్వత రక్షకుడు, యోధుడు, తమిళ ప్రజలకు.. వారి నేలకు రాజు, నాయకుడు, కొర్రవై పుత్రుడు.. తమిళ మురుగన్" కథ ఇది అన్నట్లు తన పోస్ట్‌లో పేర్కొన్నారు ధనుష్. అయితే ఇది పూర్తిగా పురాణ గాథగా సాగుతుందా.. లేక ఫాంటసీ అంశాలతో నిండిన యాక్షన్ డ్రామాగా ఉంటుందా? అన్నది స్పష్టత రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతమందించనుండగా.. వండర్‌బార్ ఫిల్మ్స్, ప్రొడక్షన్ మైల్స్ టు గో సంస్థలు నిర్మించనున్నాయి.

# 'లెనిన్'తో అఖిల్‌కు సరైన విజయం దక్కింది: నాగార్జున




"అనుకున్నది సాధించాలనే తపన అఖిల్‌లో చిన్నప్పటి నుంచీ ఉంది. ఎంతో ఉత్సాహంగా ఉంటాడు. ప్రతి సినిమాకీ ఎంతో కష్టపడుతూ, వందశాతం న్యాయం చేస్తాడు. కానీ విజయానికి అడుగు దూరంలో నిలిచిపోయేవాడు. 'లెనిన్'తో తనకు సరైన విజయం దక్కింది" అన్నారు అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున. ఆయన, సూర్యదేవర నాగవంశీ కలిసి నిర్మించిన 'లెనిన్' విజయోత్సవం శనివారం హైదరాబాద్‌లో జరిగింది. అఖిల్ అక్కినేని కథానాయకుడిగా, మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ఈ చిత్రం శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలో అక్కినేని నాగార్జున తన తనయుడు కథానాయకుడిగా విజయం అందుకోవడంపై ఆనందం వ్యక్తం చేస్తూ ఉత్సాహంగా మాట్లాడారు. "ఏడాది కిందట 'తండేల్' విజయోత్సవానికి హాజరయ్యా. ఇప్పుడు 'లెనిన్' వేడుకకి వచ్చా. చైతన్య, అఖిల్ నాకు రెండు కళ్లతో సమానం. ఆ ఇద్దరి విజయం కోసం అభిమానులు ఎదురు చూస్తుంటారు. 'తండేల్' వచ్చినప్పుడు కాలర్ ఎగరేశారు, ఇప్పుడు 'లెనిన్' విజయంపైనా అంతే సంతోషంగా ఉన్నారు. ఈ సినిమాకి వాయిస్ ఇచ్చిన తారక్ (ఎన్టీఆర్) మా పెద్దబ్బాయి. తనకు కృతజ్ఞతలు" అన్నారు నాగార్జున. అఖిల్ అక్కినేని మాట్లాడుతూ "నా గత చిత్రాల్ని మరిచిపోయి 'లెనిన్'ని ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు" అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యదేవర నాగవంశీ, భాగ్యశ్రీ బోర్సేతో పాటు చిత్రబృందం పాల్గొంది.

# చిరంజీవి ఇంటి పచ్చడి నాకు చాలా ఇష్టం: మురళీ శర్మ





చిరంజీవి తో కలిసి నటించడం ఎప్పుడూ మంచి అనుభవమే అని నటుడు మురళీ శర్మ అన్నారు. వీరిద్దరూ బాబీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వీవస్త్రు158'లో కలిసి నటిస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మురళీ శర్మ చిరంజీవి గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు." చిరు గారి ఇంటి పచ్చడి నాకు చాలా ఇష్టం. నిన్న సెట్‌లో ఆయన ఒక పెద్ద పచ్చడి డబ్బా తెచ్చారు. 'మురళీకి కావాల్సినంత ప్యాక్ చేసి ఇవ్వండి' అని మేనేజర్‌తో చెప్పారు. మేము ఇప్పుడు 'Mega158' షూట్ చేస్తున్నాం. షూటింగ్ బ్రేకుల్లో ఎక్కువగా పాత జ్ఞాపకాల గురించి మాట్లాడుకుంటాం. కొన్నిసార్లు నేను పాటలు పాడితే చిరు కుర్చీలో కూర్చొనే స్టెప్స్ వేస్తారు. 'గాడ్‌ఫాదర్' షూటింగ్‌లో మొదటి రోజు నేను కొంచెం ఇబ్బంది పడ్డాను. ఆ విషయం డైరెక్టర్‌తో చెప్పాను. తర్వాత 'మొదటిరోజు తీసిన సన్నివేశాలు రీషూట్ చేయొచ్చా?'అని చిరు గారిని అడిగాను. ఆయన అంగీకరించారు. చిరుని నేను అన్నయ్య అని పిలుస్తా. ఆయన చాలా వినయంగా ఉంటారు." అని మురళీ శర్మ తెలిపారు.ఇక, చిరంజీవితో మురళీ శర్మ నటించే మూడో సినిమా ఇది. వీరిద్దరు ఇంతకుముందు 'గాడ్‌ఫాదర్', 'భోళా శంకర్' సినిమాల్లో కలిసి నటించారు. Mega158 (వర్కింగ్ టైటిల్)గా రానున్న ఈ మూవీ ప్రస్తుతం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటి.




సమంత ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'మా ఇంటి బంగారం'. ఈ సినిమా రూ.100 కోట్ల వసూళ్లు రాబట్టిన నేపథ్యంలో చిత్రబృందం ఓ వీడియో విడుదల చేసింది. వసూళ్ల విషయంద తెలిశాక సమంత రియాక్షన్‌ను ఆ వీడియోలో చూడొచ్చు. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూన్ 19న విడుదలైన విషయం తెలిసిందే.

# అసోసియేషన్‌లో వివాదం.. జానీమాస్టర్ భార్యపై డ్యాన్సర్ల ఆగ్రహం

హైదరాబాద్: తెలుగు ఫిల్మ్ డ్యాన్సర్స్ అసోసియేషన్‌లో వివాదం రేగింది. అసోసియేషన్ అధ్యక్షురాలు, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ భార్య సుమలతపై డ్యాన్సర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సుమలత తీరును నిరసిస్తూ అసోసియేషన్‌కు చెందిన 10 మంది డ్యాన్సర్లు రాజీనామా చేశారు. ఫెడరేషన్ అనుమతి లేకుండా బై ఎలక్షన్ నిర్వహించేందుకు సుమలత సిద్ధం కావడంతో ఈ వివాదం రేగినట్లు సమాచారం.

